# మనం
## ఖమ్మం-కొత్తగూడెం
శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు : 16


# సత్తు బడుతున్న సర్కారు బడులు!

**హేతుబద్ధీకరణకు జిల్లా విద్యాశాఖ కసరత్తు**

**అదే జరిగితే పలు పాఠశాలలు విలీనం**

**మూతపడుతున్న కొన్ని పాఠశాలలు**

**భవిష్యత్తులో ఉపాధ్యాయ పోస్టులు కనుమరుగేనా!**



జూలురుపాడు, జనవరి 04: మనం న్యూస్: జులూరుపాడు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనుఅభ్యసించే విద్యార్థుల సంఖ్య రోజురోజుకి తగ్గుతూ డీలా....పడిపోతున్నవి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ నెలలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంతో పాటు పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, స్కాలర్ షిప్‌లు, దుస్తులు పంపిణీ తదితర కార్యక్రమాలు చేస్తున్న అరకొరగానే జూన్ నెలలో పెరిగి నెల రెండు నెలలు గడిచిన తరువాత పిల్లల సంఖ్య తగ్గుతుందని పలువురు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంది. ప్రధానంగా పాఠశాలల్లో మరుగుదొడ్లను నిర్మించడం, ఉన్నవాటిని మరమ్మత్తులు చేయించింది ప్రభుత్వం. దీనికి తోడు రక్షిత మంచినీటి

మిగతా మధ్యపేజీల్లో ...

# మానవత్వం మరచిన పుత్ర రత్నం



వివరాలు 2లో

- వృద్ధాప్యంలో భారమైన తల్లితండ్రులు
- గుమ్మం తొక్కనియ్యని కొడుకు, కోడలు
- న్యాయం కోసం ఇంటిముందే బైఠాయించిన వృద్ధులు



## చెబుతున్నాం...పరిష్కరించండి

జనంలో టి.మాస్ • సర్వేలో సమస్యల వెల్లువ

పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ • పరిష్కరిస్తే ప్రభుత్వానికే ప్రతిష్ట

మధ్యపేజీల్లో

తెలంగాణలో కోటి ఎకరాల సాగునీటికి..

## కేంద్రం తీసుకున్న చర్యలేంటి?

• ఎంపీ పొంగులేటి లిఖితపూర్వక ప్రశ్న

వివరాలు 2లో

## సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి వ్యక్తి సమష్టి బాధ్యత

**పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్**

వివరాలు 2లో

# గిరిజనుల మధ్య చిచ్చుపెట్టింది ప్రభుత్వమే



- ఎంబీసీ కులాలను నేటికి గుర్తించలేదు
- సీపీయం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం

భద్రాచలం, జనవరి3, మనం న్యూస్: భద్రాచలంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో సిపియం జిల్లా మహాసభలను మాజీ శాశన సభ్యులు, సిపియం సీనియర్ నాయకులు కుంజా బోజ్జి జెండా ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ సభలకు ముఖ్య అతిధిగా పాల్గోన్న రాష్ట కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేసంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఆదివాసీలకు, లంబాడీలకు మధ్యన ప్రభుత్వం చిచ్చుపెట్టిందన్నారు. తెలంగాణా ఏర్పడిన తరువాత ప్రజలు ఆశించిన రీతిలో పాలన జరగడంలేదన్నారు. అట్టడుగు జీవితాలు అనుభవిస్తున్న గిరిజనుల కోసం టిఆర్‌యస్

- మిగతా 2 పేజిలో..

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పక్కాగా చేపట్టండి

**కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**



కొత్తగూడెం,జనవరి 04,మనంన్యూస్: ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను పక్క ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2018 జనవరి 26న జరిపే గణతంత్ర దినోత్సవ వేడుకల పై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రణాళిక బద్దంగా చేపట్టాలన్నారు. ప్రగతి మైదాన్‌ను అందుకు తీర్చి దిద్దాలని పోలీస్ ఆర్ బి

- మిగతా 2 పేజిలో..

(మొదటిపేజీతరువాయి)

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పక్కాగా చేపట్టండి

శాఖలను ఆదేశించారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ అధికారిగా కొత్తగూడెం తహాసిల్దార్ అశోక చక్రవర్తిని విధులు నిర్వహించాలన్నారు. స్టాల్స్ నిర్వహణ, మైక్ ఏర్పాట్లు చేయవల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.సాంస్కృతిక కార్యక్రమాలను జాతీయ సమైఖ్యతను ఇనుమడింప చేసే విధంగా రూపొందించాలన్నారు. ఉదయం 8:45 కల్లా అధికారులందరూ చేరుకోవాల్సిందిగా సూచించారు. జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొనాలన్నారు. మార్చ్‌పాస్ట్ పోలీస్ అధికారులు నిర్వహిస్తారని ప్రశంస పత్రాలు జిల్లా రెవిన్యూ అధికారి కిరణ్ కుమార్ చూస్తారని తెలిపారు. ప్రతి శాఖ నుండి ఉత్తమ సేవలందించిన వారినే ఎంపిక చేయాలన్నారు. వికలాంగులకు, లబ్దిదారులు, రైతులకు ప్రత్యేక టెంట్ వేయాలన్నారు. త్రాగునీటిని మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తుందని అన్నారు. జిల్లా అభివృద్ధిని ప్రజలకు తెలియచేయాల్సి ఉన్నందున సాధించిన ప్రగతిని నివేధిక రూపంలో జిల్లా పౌరసంబంధాల అధికారికి ఈ నెల 10లోగా పంపిచాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కిరణ్ కుమార్, జిల్లా గ్రామిణాభివృద్ధి అధికారి జగత్‌కుమార్ రెడ్డి, డిఎస్పీ అలీ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల మధ్య చిచ్చుపెట్టింది ప్రభుత్వమే

ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందన్నారు. దళితులకు, గిరిజనులకు 3ఎకరాల భూమిని ఇస్తానన్న హామీని మరిచి భూమి ఇవ్వక పోగా ఉన్న భూమిని లాక్కుంటుందన్నారు. పోడు భూములను సాగు చేసుకోకుండా పోలీస్‌లు గిరిజనులను నిర్భంధాలకు గురిచేస్తుందన్నారు. గిరిజనులకు అడివిపై హక్కులేదనటం ముఖ్యమంత్రి కేసిఆర్ అవివేకానికి నిధర్శనమన్నారు.10% రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పి ఆవిషయం మరిచారన్నారు. ఇవన్నీ అమలు జరగకపోతే గిరిజనులు కలిసికట్టుగా ఉంటారని భావించిన ప్రభుత్వం ఇప్పుడు కులాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ఆదివాసీలు, లంబాడీలు గొడవలు పడి చంపుకుంటున్నా కేసిఆర్ ఎందుకు మాట్లాడటంలేదని, ఆఖిల పక్ష సమావేశం ఎందుకు ఏర్పాటు చేయటం లేదని ప్రశ్నించారు. గిరిజనుల మధ్య ఘర్షణ పాలకులకే లబ్ధి జరుగుతుందని ఈ రకమైన వివాదాలు సరైంది కాదన్నారు. ఆదివాసీలకు అన్యాయం జరిగిన మాట వాస్తవమేనని ఈ విషయాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. మాల మాదిగిల మధ్య సైతం ప్రభుత్వం ఇదే రకమైన ధోరణితో వ్యవహరిస్తుందని దూయబట్టారు.ఏ,బి,సి,డిల వర్గీకరణకు అన్ని పార్టీలు మద్ధతు పలికి నప్పటికీ కేంద్రం ఏందుకు ఆమోదం తెలపడం లేదని ప్రశ్నించారు. గిరిజనులు, దళితుల మధ్య వివాదాలు పరిష్కారం కావడం ప్రభుత్వాలకు ఇష్టం లేదని ఆరోపించారు. బిసీలపై ప్రేమకురిపిస్తున్నట్లు నటిస్తున్న కేసిఆర్ బిసి సబ్‌ప్లాన్ చట్టంను ఎందుకు తీసుకురావడం లేదని అన్నారు. ఎంబిసీ కులాలను ఇప్పటికీ గుర్తించలేదని , వెయ్యికోట్లు కేటాయింపు ఉట్టిమాటలేనని ఆరోపించారు. ప్రభుత్వ దానధర్మాలపై కాకుండా 93% ఉన్న యస్సీ,యస్టీ,బిసీ, మైనార్టీకులాలు సంఘాలు ఐక్యంగా రాజకీయ ప్రత్యామ్నాయ ఫ్రెంట్ ఏర్పాటుకు సిపియం ప్రయత్నిస్తుందన్నారు. సామాజిక కులాలకు రాజ్యాధికారం లక్ష్యంగానే ఫ్రంట్ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టంచేసారు. ఈ సమావేశంలో భద్రాచలం యంయల్ఏ సున్నం రాజయ్య, నాయకులు ఎజే రమేష్, సిపియం పట్టణ కార్యదర్శి బి వెంకటరెడ్డి, యంబి నర్సారెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణలో కోటి ఎకరాల సాగునీటికి.. కేంద్రం తీసుకున్న చర్యలేంటి?

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్టులను నిర్మించి కోటి ఎకరాలకు నీరందించే విషయంలో నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించిన విషయంపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్లమెంటులో లిఖితపూర్వక ప్రశ్నను అడిగారు. అందుకు సంబంధిత శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సమాధానమిస్తూ 201818 ఆర్థిక సంవత్సరానికి గానూ తెలంగాణ రాష్ట్రంలో 11 ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిందన్నారు. ప్రధాన మంత్రి కృషి సంచయ్ యోజన ద్వారా వేగవంతమైన నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 6 ప్రాజెక్టులు 201617 నాటికి అర్హత సాధించాయన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం రూ.547.625కోట్లను విడుదల చేసిందని స్పష్టం చేశారు. 201718కి గానూ తెలంగాణ ప్రభుత్వం రెండు ప్రాజెక్టులు రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో పాటు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు2వ దశ కోసం కేంద్ర సహాయానికి ప్రతిపాదనలు సమర్పించిందన్నారు. రాజీవ్ భీమా ప్రాజెక్టుకు సంబంధించి క్లియరెన్స్‌ను పొందకపోవడం వలన దానికి నిధులు విడుదల చేయలేదన్నారు. అయితే పథకం యొక్క మార్గదర్శకాల ప్రకారం ఎస్ఆర్‌పీఎస్ పాజెక్టు2 నిర్మాణానికి రూ.13.242కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

# మానవత్వం మరచిన పుత్ర రత్నం

మనం బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ మండలం గట్టాయి గూడెం గ్రామంలో సభ్యసమాజం తలదించుకునే సంఘటన గురువారం చోటుచేసుకుంది. నవ మాసాలు మోసి కని పెంచిన తల్లితండ్రులు సుపుత్రడకు భారమైయ్యారు.పాల్వంచ కెటిపియస్‌లో విదులు నిర్వహించిన సుదర్శనా చారి 2009లో పదవీ విరమణ పొందారు. సర్వీసు మొత్తంలో సంపాదించుకున్న డబ్బులకు తోడుగా బ్యాంకులో రుణం తీసుకుని శేష జీవితం ఆనందంగా గడిపేందుకు ఓ చక్కని ఇంటిని కట్టుకున్నారు. అతని కుమారుడు 9సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొడుకు జీవించేందుకు కావల్సిన ఏర్పాట్లు చేసిపెట్టాడు. వయసు మీద పడటంతో సుదర్శనాచారికి ఆనారోగ్య సమస్యలు పెరిగాయి కొంతకాలం క్రితం గుండెకు ఆపరేషన్ జరిగింది.

తనకు వచ్చే పెన్షన్ బ్యాంకు లోనుకే సరిపోతుందని కనీసం మందులకు కూడా సరిపోవటం లేదని ఉన్నదంతా పిల్లల చదువులకు వారి పెళ్ళిళ్ళకు దారా పోసానని ఇప్పుడు నా పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన చెందుతున్నాడు.తండ్రి ఆనారోగ్యం పాలైనా కొడుకు తల్లితండ్రులను మానసికంగా శారీరకంగా వేదించ సాగారు. దీనితో తట్టుకోలేని వృద్దులు బందువుల దగ్గర తలదాచుకున్నారు. కొడుకు కోడలు ఎంత వేదిస్తున్నా కన్న పేగు ప్రేమ చంపుకోలేని వృద్దులు తిరిగి కొడుకు దగ్గరికే చేరారు. ఇది ఇష్టం లేని కొడుకు కోడలు వారిని ఇంట్లోకి రానీయకుండా గువ్మం వేసుకున్నారు. ఏమి చేయాలో దిక్కుతోచని వృద్దులు ఇంటి ముందే బైటాయించారు.

కనికరం లేని పుత్రుడు ఇంటికి తాళం వేసుకుని వెళ్ళిపోయాడు. ఓ వైపు ఆనారోగ్యం మరో వైపు వృద్దాప్యంతో ఉన్న వీరు మాకు న్యాయం చేయండి అంటూ అధికారులను నాయకులను వేడుకుంటున్నారు. కొడుకుకోడలు చేసిన ఘనకార్యాన్ని చూసిన ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.

## ఆటోమాటిక్ స్టార్టర్లు తొలగించాలి



డ్రమ్‌సీడర్ ద్వారా నాటు

ఏన్కూరు జనవరి 4, మనం న్యూస్ ః ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తున్నందున రైతులు ఆటో మాటిక్ స్టాటర్స్‌ను వెంటనే తొలగించాలని మండల వ్యవసాయాధికారి రైతులకు సూచించారు. మండలంలో యాసంగిలో వరి వేస్తున్న రైతులు బోరు బావుల కింద డ్రమ్‌సీడర్, వెదజల్లే పద్ధతిని అవలంబించాలన్నారు. నారు వేరే పద్ధతి లేకుండా చేసుకోవాలని, కూలీల కొరత ఎక్కువగా ఉన్నందున వరి సయమానికి నాటు వేయకపోతే దిగుబడులు తగ్గుతాయని అన్నారు. డ్రమ్‌సీడర్ ద్వారా ఎకరాకు 8 కేజీల వరి విత్తనాలు సరిపోతాయని, నాటు వేసే పద్ధతి ఉండదని అన్నారు. రైతులకు 4 వేల రూపాయల వరకు ఆదా అవుతుందని తెలిపారు. 25 రోజులు ముందుగానే కోతకు వస్తుందని, దిగుబడి ఐదు నుండి 10 వస్తాలు పెరుగుతుందని తెలిపారు.

## 6న మండల సర్వసభ్య సమావేశం

తల్లాడ జనవరి 04 మనం న్యూస్:మండల పరిధిలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 6న మధ్యాహ్నం 2.00 గం॥లకు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశము నిర్వహిస్తున్నట్లు తల్లాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి తెలియజేసారు. ఈ సమావేశానికి మండలము లోని అధరూ ఎంపి.టి.సి సభ్యులు, కో ఆప్టెడ్ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచ్‌లు మరియు సంబంధిత అధికారులు సకాలంలో హాజరై తమ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలు 7 దినములలో సమర్పించవలసినదిగా తెలిపారు.

# అయ్యా కాళ్ళు తీయండి!







సత్తుపల్లి జనవరి 04 మనం న్యూస్;సత్తుపల్లి నగర పంచాయతి సిబ్బంది పని తీరు చూస్తుంటే వీరు ఉద్యోగానికి ఆఫీస్‌కు వచ్చారా లేక పండుగకు అత్తగారింటికి వచ్చారా అనే అనుమానం ప్రజలలో కలుగుతుంది సత్తుపల్లి నగర పంచాయితికి రోజు ఎదో ఒక పని మీద ఎవ్వరో ఒక్కరు వస్తూ ఉంటారు కాని ఇక్కడకు వచ్చిన వారికి కనీసం మర్యాద ఇవ్వకపోవడం ముసలి వారిని గంటల తరబడి నిల్చోపెట్టి మాట్లాడటం చేస్తున్నారని వీరి వద్దకు రావా లంటే నగర పంచాయితి పరిదిలోని ప్రజలు భయంతో పనులను మానుకుంటు న్నారు అంతేకాకుండా విధులు నిర్వహించే వారు తోటి సిబ్బంది కూర్చునే కూర్చిలపై మర్యాద లేకుండా కాళ్ళు పైకి పెట్టి కూర్చోవటం. ఏ ఒక్కరు కూడా సమయపాలన పాటించక పోవడం. ఇవ్వని నగర పంచాయితీ మీద ప్రజలకు ఉన్న కొద్దిపాటి గౌరవాన్ని మంట కలుపుతున్నాయి, కొంత మంది కౌన్సిలర్లు తమ ఆవేదనను కూడా తెలియజేస్తూ తమకు కౌన్సిలర్లమన్న కనీస మర్యాద కూడా ఇవ్వటం లేదని వార్డులో చిన్నచిన్న పనులు చెయాలని చెప్పినా సరిగా స్పందించకుండా రోజులు తరబడి చేస్తున్నారని సిబ్బంది పనితీరు సరిగా లేకుంటే చూడవలసిన పై అధికారలు కూడా చూసి చూడనట్టు వ్యవహరించటం చూస్తుంటే నగర పంచాయితి రోజురోజుకు తన ఉనికిని కోల్పోతుందేమోనని కొంత మంది కౌన్సిలర్లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు సమయానికి రావలసిన సిబ్బంది తమకు ఇష్టం వచ్చినప్పుడు రావటం ఇష్టం వచ్చిన్నప్పుడు పోవటం చేస్తు న్నారు అధికారుల పర్యవేక్షణ లేక పోవటంతో సిబ్బంది ఇమ ఇష్టారాజ్యంగ వ్యవహా రిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా పంచాయితి సిబ్బంది మర్యాద పూర్వకంగా మెసులు కోవాలని తోటి వారిని గౌరవించాలని నగర పంచాయితి అంటే ప్రజలలో గౌరవం పెరగాలని నగర పంచాయితి ప్రజలు కోరుకుంటున్నారు.

# మతోన్మాదుల అరాచకాలు అమానుషం

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం





సత్తుపల్లి జనవరి 4, మనం న్యూస్ ః మహారాష్ట్రలో దళితులపై బిజెపి ముసుగు వేసుకున్న మతోన్మాదులు దాడులకు పాల్పడి హత్యలు చేయడం అమానుషమని ఎస్ఎఫ్ఐ జిల్లా చింతల రమేష్ విమర్శించారు. మహారాష్ట్రలోని భీమాకేర్‌గావ్‌లో దళిత యువకుడిని హత్య చేయడాన్ని నిరసిస్తూ గురువారం సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో మతోన్మాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్, శివసేన సృష్టిస్తున్న ఆరాచకాలు, ఆగడాలు, హత్యా రాజకీయాలను ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మూడున్నరేండ్లలో దళితులపై గతంలో ఎన్నడూ లేని విధంగా దాడులు పెరిగిపోయాయన్నారు.వీటిని అందరూ ఖండించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాలపాటి గోవర్ధన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నివాస్, శివ, నాయకులు డిజె, సునీల, బాలికల ప్రతినిధి విజయశ్రీ, ప్రియాంక, రాజేశ్వరి, సంధయ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి వైభవంగా 108 సువర్ణ పుష్పార్చన


పుష్పార్చన చేస్తున్న పూజారి

పాల్వంచ,జనవరి 04, మనంన్యూస్: భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపు రంజ గన్నాధపురం గ్రామంలో వె లిసియున్న శ్రీ కనకదుర్గ దే వస్థానము(పెద్దమ్మగుడి) గు రువారం నాడు అమ్మవా రి కి 108 సువర్ణ పుష్పాల తో వైభవముగా సువర్ణ పు ష్పా ర్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి హా రతి, మంత్రపుష్పార్చన, నివే దన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వ హించబడినవి. అధిక సం ఖ్య లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్థప్ర సాదములు స్వీక రిం చినారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహ ణాధి కారి శ్రీని వాస రావు,ఛైర్మన్ కోడి బాలశౌరి, ధర్మకర్త కొండ హనుమంతరావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడి హుండి లెక్కింపు తేదీ ఖరారు

పాల్వంచ,జనవరి 04,మనంన్యూస్:మండలంలోని కేశవపురంజగన్నా ధపు రం గ్రామంలో వెలసియున్న శ్రీకనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) అమ్మవా రికి 6112017 నుండి 7012018 వరకు భక్తులు మొక్కుబడిగా సమర్పించిన కానుకల హుండిలను జనవరి 8న ఉదయం 9గంటల నుండి దేవాలయం ఆవరణలో లెక్కింపు చేయుటకు నిర్ణయించారు.

## సిఐటియులో పలువురు ఆటో వర్కర్స్ చేరిక



సిఐటీయూ పార్టీలో చేరిన ఆటోవర్కర్స్

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: న గరంలోని వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన సుమారు 50 మంది ఆటోవర్కర్స్ సిఐటియూ జిల్లా నాయకులు ఎంఏ జబ్బార్, 30వ డివిజన్ కార్పోరేటర్ అప్రోజ్ సమీనాల ఆధ్వర్యంలో గురు వారం సిఐటియూ యూనినల్ చేరారు. ఈ సందర్భంగా స్థానిక బొమ్మన సెంటర్ లో భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లా ఉపేందర్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా సిఐటియు పోరాడుతుందన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ భవన్ సెంటర్ ఆటో వర్కర్స్ అధ్యక్ష, కార్యదర్శులు బాలాజీ, ఉపేందర్, మదార్, సురేష్, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: టిఆర్ఎస్, సిపిఐ పార్టీలకు చెందిన పలువురు ముస్లీం యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, సంజీవరెడ్డి భవనంలో జరిగిన జిల్లా మైనార్టీ విభాగం సమీక్షా సమావేశం సందర్భంగా నగరంలోని 11వ డివిజన్‌కు చెందిన యువ కులు చోటా బాబా (జిల్లా కాంగ్రెస్ నాయకులు ) ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అయితం సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయ న పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... నగరంలోనూ, ముస్లీం మైనార్టీ ప్రజల్లోనూ పార్టీ విధానాలను ముందుకు తీసుకుని పోయి అభివృద్ధికి కృషిచేయాలని, నూత నంగా ఏఐసీసీ అధ్యక్షులుగా ఎన్నికైన యువనేత రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవెళ్లాల్సిందిగా సూచించారు. షేక్ ఖుతుబుద్దీన్ ఆహ్మద్ నాయకత్వంలో పార్టీలో చేరినవారు ఆసిర్, సిద్దిక్, అప్రోజ్, పాషాయా కూబ్, యాకూబ్, రియాజ్, షరీఫ్, యాకూబ్, నయీమ్, రఫీ, ఉన్నారు.

# అక్షయపాత్ర నిర్మాణాన్ని అడ్డుకుంటాం


మధ్యాహ్న భోజన కార్మికులతో బీజేపి నాయకులు

కొత్తగూడెం టౌన్,జనవరి 04,మనంన్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న కార్మికుల పొట ్టలు కొట్టేందుకు ప్రయత్నిస్తున్న అక్షయపాత్ర నిర్మాణాన్ని అడ్డుకుం టామని భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు యెర్రా కామేష్ ప్రభు త్వాన్ని హెచ్చారించారు. మధ్యాహ్న భోజనం పథకంలో పని చేస్తున్న కార్మి కుల సమస్యలను తెలుసుకునేందుకు గురువారం పట్టణంలో మున్సిపల్ పరిధిలో గల వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సుమారు వెయ్యి ప్రభుత్వ పాఠశాలలో వందలాది మంది మధ్యాహ్నభోజన కార్మికులు పనిచేస్తున్నారని, ఈ అక్షయ పాత్ర పథకం అమలైతే కార్మికులు వీధిన పడే ప్రమాదముందన్నారు. చాలీ చాలని వేతనాలతో అనేక ఇబ్బందులను అధిగమిస్తూ పనిచేస్తున్న మధ్యా హ్న భోజన కార్మికులను విధుల నుండి తొలగించే కుట్ర జరుగుతుందని, కార్మికులు విధుల నుండి తొలగిస్తే భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థు లకు పౌష్ఠికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని రెండు,మూడు మెట్రో పాలిటిన్ సిటీల్లో మాత్రమే పరితమైన అక్షయపాత్రను జిల్లాలో ప్రవేశపెట్టడం వల్ల విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందే అవకాశం లేదన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి ఇప్పటికే జిల్లాలో 350 వంటశాలలు నిర్మించారని, లక్షలాది రూపాయలు వెచ్చించారని ఈ యొక్క అక్షయపాత్రను ప్రవేశపెట్టడం వల్ల ఇవన్ని నిరుపయోగమయ్యే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎస్‌కె. జేతుల్లాబి, ఎండి మౌలాబి, ఎస్ ఫాతిమా, కె.లక్ష్మి, ఎండి జుబేదాబేగం, బిజెపి జిల్లా కార్యద ర్శి మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదిమూల రాములు, సీనియర్ నాయ కులు నోముల రమేష్, పట్టణ కార్యదర్శులు కందు విష్ణువర్ధన్, నాగుల రవి కుమార్, మైనార్టీ నాయకులు పాష తదితరులు పాల్గొన్నారు.

# పరికమొగ్గల కాలనీ సమస్యపై ప్రభుత్వం స్పందించాలి

**- టిమాస్ క్షేత్ర పర్యటనలో వెలుగులోకి పలు సమస్యలు**


డ్రైనేజి సమస్యను పరిశీలిస్తున్న టిమాస్ నాయకులు

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: స్థానిక 12వ డివిజన్ ఏకలవ్యకా లనీలో పలు రకాల సమస్యలు టి-మాస్ పరిశీలనలో గురువారం వెలుగు లోకి వచ్చాయి. ఆ ప్రాంతంలో నివాసముంటున్న పలువురు ప్రజలు తీవ్ర మైన డ్రైనేజీ సమస్యలను ఎదుర్కొంటూ అందకారంలో నివాసముంటున్నా రని, సర్వే బృంజం దృష్టికి వచ్చాయి. ఏకలవ్యకాలనీలో నెలకొన్న సమస్య లను పరిశీలన చేయుటకు వెళ్లిన టి-మాస్ బృందానికి వివిధ రకాల సమ స్యలను కాలనీవాసులు వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా జీవనం కొన సాగిస్తున్న ఈ ప్రాంత ప్రజానికం సీసీ రోడ్లు లేక, కరెంటు ఫోల్స్ లేక, డ్రై నేజీలు లేక ఒక్కడి చెత్త అక్కడనే పేరుకుపోయి, మురికి కుంటలుగా తయా రయ్యి, దోమల బెడల విఫరీతమై మలేరియా, టైఫాయిడ్ , ఫైలేరియా వంటి రోగాల బారిన పడుతున్నారన్నారు. పిల్లలు, పెద్దలు, వృద్దులు, పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీవాసులు వాపో యారు. ఇంటింటికి నల్లా సౌకర్యం 2017 డిసెంబర్‌లోగా ఏర్పాటు చేస్తా మని చెప్పి కాలనీ వైపు చూసిన ఏ ప్రభుత్వ అధికారి కాని ప్రజా ప్రతినిధి కానీ రాలేదని ఆవేధన చెందారు.ఈ సర్వే కార్యక్రమంలో టిమాస్ జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు ఎం.ఉపేందర్, జిల్లా నాయకులు మోహరున్నీసా బేగం, వన్‌టౌన్ టి-మాస్ కన్వీనర్ దాసరి నాగేశ్వరరావు, మహిళా కన్వీనర్ భాగం అజిత, వన్‌టౌన్ నాయకులు పుట్టా రవి, సరస్వతి, నరసింహారావు, సత్తార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోజుకో ఉద్యమ కార్యక్రమం చేపడతాం


మాట్లాడుతున్న వెంకట రమణ

వేంసూరు,జనవరి 4 మనం న్యూస్ : మండల పరిధిలోని మర్లపాడు సెంటర్లో గురువారం నాడు యంఆర్ పీయస్ కార్యకర్తల సమావేశం జరిగి ంది.ఈ సమావేశంలో యంఆర్ పీయస్ రోజుకో ఉద్యమ కార్యక్రమం చేపడతమని యంఆర్ పీయస్ మండల అద్యక్షులు కిన్నెర వెంకట రమణ అన్నారు.ఈ సంధరేంగా కేసిఆర్ అసెంబ్లీలో చేసిన ఎస్సి వర్గీకరణ ఆమోద బిల్లును అఖిలపక్షాన్ని డీల్లికి తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేసారు .మా దిగ దండోరా ఉద్యమ కార్యకర్తలే కాకుండా మాదిగలు ప్రతి ఒక్కరు రో జుకో ఉద్యమమ కార్యక్రమం చెప్పటలని,అభినవ అంబేద్కర్ మంద క ష? మాదిగను బెషర్థాగా విడుదల చేయాలని లేనిచో దీక్ష లు, ,దర్నా లు, రాస్తారోకోలు చేసి ఉద్యోమాన్ని ఉదృతం చేస్తామని కిన్నెర వెంకట రమణ హేచారించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు కనకపూడి రవి, జ్ఞాన మల్లేశ్వరరావు,సాధు శ్రీను,రావూరి శ్రీను,కిన్నెర రత్నకుమార్ తది తరా మాదిగ దండోరా ఉద్యమ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 33వ డివిజన్‌లో సమస్యలపై టి-మాస్ సర్వే



ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: స్థానిక 33వ డివిజన్‌లో స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు టి-మాస్ టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరుగూ ఆ ప్రాంత ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో డ్రైనేజి వ్యవస్త పూర్తిగా దెబ్బతిన్న తీరును, పవర్ సప్లై, కరెంటు తీగలు జారీ ఇంటి వద్ద స్థానికలుకు ప్రమాదభరితంగా ఉన్న తీరును స్థానికులు టి-మాస్ బృందానికి వివరించారు. ఈ సమస్యలను అధికారులకు విన్న వించి సమస్యలపై ఆందోళన రూపొందిస్తామని టిమాస్ నాయకులు వై.వి క్రమ్ తెలిపారు. టిఆర్ఎస్ అధికార దాహంతో కార్పోరేషన్ పరిస్థితి అత్యంత ఆధ్వానంగా తయారవుతుందని, నిధులు విడుదల మాత్రమే అవుతున్నాయని, పనులు కనీసం ప్రారంభం కాలేదన్నారు. ఈ నిధులు ఎటు పోతున్నాయో స్థానిక ఎమ్మెల్యే, నగర మేయర్‌లు తెలపాలని డిమాండు చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో టి-మాస్ జిల్లా నాయకులు ఎండీ గౌస్, నాయకులు నర్రా రమేష్, బుర్రి వెంకట్‌కుమార్, తాళ్ళూరి రాము, గురుమూర్తి, డి.వీరబాబు, రమణ, అనంతరామయ్య, సైదులు, విజయమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హిట్లర్ పాలనను తలపిస్తున్న కేసిఆర్ పాలన



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

కల్లూరు రూరల్,జనవరి 04 మనం న్యూస్: మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహముందు నిరసన తెలియజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరిగడుపు రాముమాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పగిడికత్తుల ఈదయ్యామాదిగ పాల్గొని మాట్లాడుతూ.... భారత రాజ్యాంగంలో ప్రజలకు తమ యొక్క అభిప్రాయమును తెలియజేసుకొనే హక్కు, ప్రజాస్వామ్యబద్ధముగా ఉన్నదని రాజరిక పాలన, నియంతపాలనలో మాత్రమే ప్రజలకు నిరసన తెలియజేసుకునే హక్కు లేదని, హిట్లర్ కూడాతన పాలనలో ప్రజలకు నిరసన తెలియజేసుకునే హక్కులేకుండా చేసినారని, మనము ప్రజాస్వామ్యములనే ఉన్నామా? అనే అనుమనాలు వస్తున్నాయని, ఈ విధమైన పరిపాలనను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణను డిల్లీకి తీసుకెళ్ళాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోలేపాగు కృష్ణమాదిగ, మండల నాయకులు జొన్నల గడ్డ నవీన్‌మాదిగ, రాయల సుందరం, గద్దల కృష్ణమాదిగ, బంకా పిచ్చయ్య, వెంకటేశ్వరరావు, బి.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరి చేయాలి

**- టిమాస్ డిమాండ్**



కొణిజర్ల,జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరి చేయాలని, తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక(టి-మాస్) డిమాండు చేసింది. సింగారయపాలెం, లాలాపురం, లక్ష్మిపురం, చిన్నమునగాలలో గురువారం గడగడపకు టిమాస్ సమస్యలపై ఆద్యయనంలో అనేక సమస్యలు వచ్చాయి. అన్ని టి-మస్ జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు భూక్యా వీరభద్రం, తాళ్ళపల్లి కృష్ణ తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. గ్రామీణా ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అనేక సామాజిక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కనీసం చనిపోయిన వారిని కననం చే యడానికి స్మశాన వాటికలు లేవని, గతంలో ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాల భూమి స్మశాన వాటికకు ప్రభుత్వం కేటాయించాలనే జీవో నెం. 1325 ఉన్న అమలు చేయడం లేదని ఆంధోళన వ్యక్తం చేశారు. ఎస్సీష ఎస్టీ , బీసీ, మైనార్టీ ప్రజలందరు ఏకతాటి మీదకు రావాలని కోరారు. టి-మాస్ గ్రామ కమిటీలలో సింగారయపాలెం చైర్మన్‌గా వేము నాగరాజు, కన్వీనర్‌గా పానుగంటి వెంకటేశ్వర్లు, లక్ష్మిపురం చైర్మన్‌గా శీలం స్వరాజ్యం, కన్వీర్‌గా షేక్ సైదాలు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రసాద్, వడ్లమూడి నాగేశ్వరరావు, రోషన్‌బేగ్, మద్దె రామారావు, షేక్ అప్జల్ , కుటుంబరావు, ఇల్లందుల వెంకటి, అనుమేలు రామారావు, చింతనిప్పు చలపతిరావు, నర్సయ్య, మోదుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎంపీపీ సర్వసభ్య సమావేశం

కల్లూరు ,జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని, ఈసమావేశానికి కల్లూరు మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పలుశాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు.

# పామాయిల్ తోటలు వేస్తే ఎక్కువ ఆదాయం

- సాగు పద్దతుల్లో మెళుకువలు పాటించాలి
- ఆయిల్‌ఫామ్ రైతుల శిక్షణా తరగతుల్లో డిఒ రాజశేఖర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీఒ రాజశేఖర్‌రెడి



అశ్వారావుపేట టౌన్, జనవరి4 (మనంన్యూస్ః రైతులు ఆయిల్ ఫామ్ తోటలు సాగుచేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయని ఆయిల్‌ఫామ్ డిఓ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలకుంటలో గురువారం ఆయిల్‌ఫామ్ సాగుపై శిక్షణా తరగతులు జరిగాయి. ఈకార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణా తరగతుల్లో డీఒ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందటానికి ఆయిల్‌ఫామ్ సాగులో సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌ఫామ్‌లో ఆర్దిక లబ్ది, అధిక దిగుబడులు పొందటానికి సాగుపద్దతుల్లో నీటి, మరియు ఎరువులు యాజ మాన్యంతో కూడిన సంపూర్ణపంట యాజమాన్యం చాలా ముఖ్యమని అన్నారు. తోట వయసు పెరుగుదలను బట్టి ఎరువుల మోతాదులు నిర్ణయిం చాలన్నారు. కొత్తగా నాటిన మొక్కలకు, నాటిన 3వ నెల నుండిఎరువులు వాడాలని రైతులకు తెలిపారు. ఎరువుల గరిష్ట సామర్ద్యం కొరకు ఎరువులు మోతాదు మరియు ప్రదేశంలో వేయాలని అన్నారు. తోటల్లో చెత్తలేకుండా శుభ్రంగా ఉచుకోవాలని తెలిపారు. నూనెలకు మార్కెట్‌లో డిమాండ్ పెరుగు తుందని, రైతులు పామాయి సాగుపై దృష్టి పెట్టాలని అన్నారు. పామాయిల్ ఎకరానికి 4టన్నులు వరకు దిగుబడి వస్తుందని,ఇతర నూనెపంటలకు 1టన్ను మాత్రామే వస్తాయని రైతులకు తెలిపారు. 24డి కలుపు మందుని వారాదని , మొక్కలను ఆకులను దగ్గరకు కట్టరాదని, మొక్కలకు దగ్గరకు దున్నరాదని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో దమ్మపేట ఏరియా అధికారి ప్రవీణ్‌రెడ్డి,శిక్షణాధికారి రాధాక్రిష్ణ,హెచ్‌ఈఒ ఈశ్వర్,సిబ్బంది ఎశోస్వీ, వెంకన్న, ఎంపిటీసి ఎం.తిరుపతమ్మ, వార్డు సభ్యులు నారం నాగలక్ష్మీ, మడకం వెంకన్నబాబు, రైతులు పోట్టా వెంకటేశ్వరరావు, నారం దేవేంద్రుడు తదితర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా లూయిబ్రెయిలీ 209 జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న సంఘం అధ్యక్షులు


కొత్తగూడెం టౌన్,జనవరి 04,మనంన్యూస్:
అంధకారంలో ఉన్న చూపు లేని వారి జీవితాల్లో వెలుగులు నింపి అంధుల అక్షర ప్రధాతగా నిలిచిన లూయిబ్రేయిలీ 209 జన్మదిన వేడుక తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు సతీష్ గుండపనేని ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ ఐదేళ్ల వయస్సులో వయస్సులో కత్తితో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కన్ను కోల్పోయిన తర్వా త ఆనారోగ్యంతో మరో కంటిచూపు పోయి చిన్నతనంలోనే అంధుడైనాడని అయిన చదువుకోవాలనే తపనతో తండ్రి వద్ద పట్టు పట్టడంతో, బ్రెయిలీ తండ్రి పుస్తకంలోని అక్షరాలను ఇక చెక్కపై మేకులతో కొట్టగా బ్రెయిలీ వాటిని చెవితో స్పర్శించి అక్షరాలను గుర్తించేవాడని ఇలా చదువుకున్న బ్రెయిలీ ఉపాధ్యాయులను తోటి విద్యార్థులను ఆశ్చర్యపరిచాడన్నారు ప్రస్తుతం అంధులు ఐఏఎస్ చదువుతున్నారంటే దానికి బ్రెయిలీ లిపి ఎంతగానో ఉపయోగప డుతున్నదని అన్నారు. పాల్వంచ మండల గౌరవసలహాదారుడు అంధుడైన రమణయ్య తాను విద్యాబుద్దులు నేర్చుకుని సంఘంలో గౌరవ మర్యాదతో బ్రతకటానికి లూయిబ్రెయిల్ చూపిన భోదన మార్గమే కారణ మన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీను, నాగేశ్వరరావు, బాబురావు, శైలజ, దుర్గపవన్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో ఎడవల్లి



పాల్వంచ,జనవరి 04, మనంన్యూస్: పాల్వంచ మండలంలోని పాండు రం గాపురం గ్రామంలో గురువారం జరిగిన స్వామి అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ పాల్గొని మాట్లా డుతూ అయ్యప్ప మాలధారణ భక్తునిలో అకుంటిత దీక్షతో పాటు మానసిక పరికృక్వతను పెంపోందించటానికి మాలధారణ దోహద పడుతుం దన్నా రు. అధే విధంగా వ్యక్తి గత క్రమశిక్షణ కూడా అలవడుతుందన్నారు. తాను కూడ అయ్యప్ప భక్తుడనేనని అయ్యప్ప కరుణ కటాభిక్షణలు ప్రజ లందరి పైన ఉండాలని కోరుకుంటున్నారు. ఎడవల్లి కృష్ణ శబరిమలై యాత్రకు తరలి వెళ్తున్న స్వాములకు వారు ఏర్పాటు చేసుకున్న అన్నదాన సంతర్పరాకు 4వేల రూపాయిలు విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్ర మంలో బాణోత్ రవి, బావ్‌సింగ్, సుందర్, మంగ్యా, రమేష్, హరిష్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు వాడే పోలీసు అధికారులకు, సిబ్బందిలకు హెల్మెట్ తప్పనిసరి



మాట్లాడుతున్న ఎస్పీ అంబర్ కిషోర్ ఝూత

పాల్వంచ,జనవరి 04,మనంన్యూస్: జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ ఎస్.ఎం అలీ గురువారం త న కార్యాలయంలో కొత్త గూడెం సబ్ డివిజన్‌లో పని చేస్తున్న పోలీసు అధి కారులు, సిబ్బంది హెల్మెట్ తప్పని సరిగా ధరించి మాత్రమే ద్విచక్ర వాహ నాలు నడపాలని సూచించారు. ఈ నియమాన్ని పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడే క్రమంలో 24గంటలు విధులలో ఉంటూ హెల్మెట్లు ధరించడం లాంటి చిన్న చిన్న విషయాలను మర్చిపోతున్నారని, ప్రమాదాలకు గురయ్యినప్పుడు తలకు గాయాలు కావడం నివారించాలంటే హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. పట్టణంలోని ప్రజలు కూడా ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. హెల్మెంట్ ధరించకుండా ద్విచక్ర వాహానాలు నడిపేవారి వాహానాలు సీజ్ చేస్తామని, సీజ్ చేసిన వాహనాలను మరలా వారు హెల్మెట్ కోనుగోలు చేసి రశీదు చూపించాకే వాటిని విడుదల చేయడం జరుగు తుందని తెలిపారు.

# పత్తి రైతాంగాన్ని ఆదుకోవాలి

**- డివిజన్ నాయకుడు రాయల నాగేశ్వరరావు**



ర్యాలీగా వస్తున్న సిపిఐ ఎంఎల్ నాయకులు



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: ప్రకృతి వైపరిత్యం, గులాబి రంగు పురుగువల్ల నష్టపోయిన పత్తి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని, మార్కెట్‌లో జరి గే అక్రమ దోపిడని ఆరికట్టాలని కోరతున్నామని, రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రదర్శన, ధర్నా, మండల తహాశీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా పాలేరు డివిజన్ సీనియర్ నాయకులు రాయ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.... రైతులు అన్నింటిలో నష్టపోతున్నారని, కల్తీ విత్తనాల దగ్గర నుండి, మార్కెట్ దోపిడివరకు గురవుతున్నారన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, నష్టపోయిన రైతుకు నష్టపరిహారం రూ. 15వేలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. నగర మార్కెట్‌లో కమీషనదార్లు, పాలకవర్గం రైతులను పీడిస్తున్నారని, మార్కెట్ దోపిడిని అరికట్టాలన్నారు. రైతాంగానికి తక్ పట్టెలను ప్రభుత్వం ఇవ్వాలని, సరైన గిట్టుబాటు ధర రైతులకు లేక అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.శివలింగం, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు, సొసైటీ చైర్మన్ పి.పుల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి మందులు రాజేంద్రప్రసాద్, కె.సుబ్బారావు, ఎన్.అప్పారావు, పి.వెంకటస్వామి, సర్పంచ్ లింగయ్య, ఎంపీటీసీ కట్టా యల్లమ్మ, పి.రాములు, బి.శంకర్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, మల్సూరు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్; ద్విచక్ర వాహ నచోదకులు విదిగా హెల్మెట్ దరించాలని టేకులపల్లి సిఐ దోముల రమేష్ అన్నారు. టేకులపల్లిలో గురువారం వాహ నాలు తనిఖీలు నిర్వహించారు. ప్రమాదాలకు గురైనప్పుడు తలకు గాయాలు కాకుండ హెల్మెట్ తప్పనిసరిగా ధరిం చాలని అన్నారు. హెల్మెట్ ధరించకుండ ద్విచక్ర వాహనాలు నడిపినట్లు అయితే వాహనాలు సిజ్ చేస్తామని అని హెచ్చ రించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో బోడు, టేకులపల్లి ఇంచార్జు ఎస్ఐ అరుకుల అనిల్, పోలిస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి



చుంచుపల్లి,జనవరి 04,మనంన్యూస్: చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్య కర్తల ఎస్టీ సెల్ సమా వేశం మామిడి రాజేశ్వ రరావు ఆధ్య క్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల ఎస్టీ సెల్ ఆధ్యక్షుడు భూక్య రవి నాయక్ మాట్లాడుతూ ఎఐసిసి ఆధ్యక్షుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ని గ్రా మా స్థాయినుండి బలోపేతం చేయడానికి కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాహు ల్ గాంధీ పార్టీ పగ్గాలు చేపట్టాక కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ప్రజాధరణ పెరిగిందన్నారు. ప్రజ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై చేసే పోరాటా లకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్దం కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతిలాల్, మాలోత్ శివ, భూక్య మీనా , తెజావ త్ హరిలాల్, పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్; టిఎస్‌యుటిఫ్ క్యాలెండర్‌ను గురువారం స్థానిక జడ్పిటిసి సభ్యులు లక్కినేని సురేందర్‌రావు కస్తుర్భ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం అనేక సౌకర్యలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపా ధ్యయులు పాఠశాలకు వచ్చే విద్యార్ధులు పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యయురాలు వాసం వరలక్ష్మి, అధ్య క్ష, కార్యదర్శిలు, రవికుమార్, రామకృష్ణరాజు, రాంచందర్‌రావు, పాండురాజు, కృష్ణ, నాగలక్ష్మి, సుజాత, జ్యోతి, హరికుమార్, మంజుల. మాధవి, ఉషశ్రీ, సుజాత, శంకర్, మాన్‌సింగ్, వరలక్ష్మి, విజయ, నిర్మల, ఉషారాణి పాల్గోన్నారు.

# జీవోనెం.58ని రద్దు చేయాలి

**- మార్కెట్ అడ్తి, ఖరీదుదారుల సమన్వయ కమిటీ**



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంల 58 కమీషన్‌దారులకు, ఖరీధుదారులకు, కార్మికులకు నష్టం చేకూర్చేవిధంగా ఉందని, తక్షణమే జీవోను రద్దు చేసి పాత పద్దతిని కొనసాగించాలి కోరుతూ... గురువారం ఖమ్మం గ్రెయిన్ మార్కెట్ అడ్తి, ఖరీదు దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంళో ఉన్నత శ్రేణి మార్కెట్ కమిటీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... జీవో నెం 58 సామాన్య కమీషన్‌దారులు, ఖరీదుదారులకు నష్టం చేసి పెద్ద వ్యాపారులు, కార్పోరేట్ కంపెనీ వ్యాపారులకు లబ్ది చేకూర్చే దిశగా ఉందని పేర్కొన్నారు. రూ. 20లక్షలకు పైగా టర్నోవర్ ఉన్నవారు, రూ.10లక్షల నగదు డిపాజిట్, రూ.25 లక్షలు బ్యాంక్ గ్యారెంటి ఉండానే జీవోను తక్షణమే రద్దు చేయాలని, ప్రస్తుతం ఉన్న పద్దతినే కొనసాగించాలని వారు కోరారు. మార్కెట్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిని దూరం చేసే కుట్రలో భాగమే ఇది అని విరమించుకోకపోతే సమన్వయ కమిటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ , జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసారవు, త్రీటౌన్ కార్యదర్శి తుశాకుల లింగయ్య, కమిటి నాయకులు బండారు యాకయ్య, మిర్చి శాఖ కార్యదర్శి బండారు వీరబాబు, చాంబర్ ఇసీ మెంబర్స్ బజ్జూరి రమణారెడ్డి, సోమారపు సుధీర్, పగడాల మోహన్‌రావు,కల్వకుంట్ల గోపాల్, గండరమూర్తి , పోట్ల నరేష్, సిపిఎం నాయకులు అంకతి వెంకన్న, వేల్పుల నాగేశ్వరరావు, ఎస్‌కె. ఖాసీం, పి.ఉపేంద్రాచారి, డి.రవి, శీలం వీరబాబు, వెంకటనారాయణలతో పాటు వైయస్ ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు తూములూరి లక్ష్మీనర్సింహారావు, టిడిపి జిల్లా నాయకులు కందిబండ నర్సింహారావు, దారెల్లి అశోక్, తుమ్మా అప్పిరెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యమే అన్ని సమస్యలకు మార్గం చూపుతుంది



టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్; అంధకారంలో ఉన్న చూపులేని వారి జీవితాల్లో వేలుగులు నింపి అంధుల అక్షరా ప్రధాతగా నిలిచిన లుయిబ్రెయిల్ 209వ జన్మదిన వేడుకలు తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల పరిషత్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు నరేష్ మాటాడుతూ చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు కత్తి కంట్లో గుచ్చకోని చుపును కోల్పయిన తర్వత అనారోగ్యంతో మరోక కన్ను కోల్పుయి అంధుడైన లయిబ్రెయిల్ చదువుకోవాలనే పట్టుదలతో విద్యాభ్యాసం కోనసాగించాడని అన్నారు. దివ్యాంగులకు సకాలంలో అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. సమస్యల సాధన కోసం తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం కృషి గోప్పదని అన్నారు. గండపనేని సతీష్ ని పలువురు అభినందించారు. ఈ కార్య క్రమంలో బాబురావు,శ్రీను, కృష్ణ, రమేష్, భద్రునా యక్, రామకృష్ణ, అమ్మి, వీరమ్మ తదితరులు పాల్గోన్నారు.

# సీతారామా భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

కొత్తగూడెం టౌన్,జనవరి 04,మనంన్యూస్: జిల్లాలోని చంద్రుగొండ, అన్నపురెడ్డి పల్లి మండలాల పరిధిలో సీతారామా ప్రాజెక్టుకు సంబందించి కాల్వల నిర్మాణం వల్ల సాగు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం చిల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా జిల్లా కలెక్టర్‌ను కోరా రు. గురువారం సిపిఐ నేతల బృందం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల పరిధిలోని తొట్టిగుంపు, బెండాలపాడు గ్రామాలకు చెందిన సుమారు 80 ఆదివాసీ గిరిజన కుటుంబాలు రెండున్నర దశబ్ధాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు 2005 చట్టం ప్రకారం గిరిజనులైన వీరికి హక్కు పత్రాలు మంజూరు చేయాలని పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి అధికారులు పట్టించుకోలేదన్నారు.రెవిన్యూ అటవీశాఖ అధికారులు సర్వేలు చేపట్టి చేతులు దులుపుకున్నారేతప్ప పట్టాలు మంజూరు చేయలే దన్నారు.పట్టాలు లేని కారణంతో వీరు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకొని సీతారామా ప్రాజెక్టు కాల్వ నిర్మాణాలకు సిద్ధమవుతున్నారన్నారు. అనాధిగా భూములనే నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను రోడ్డుపాలు చేయోద్దన్నారు రెండు మండలాల



పరిధిలో భూములు కోల్పోతున్న గిరిజనేతర పేదలందరిని నిర్వాసితులుగా గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాధం, వూకె నారాయణ, శ్రీను, బాదితులు సున్నం సూరిబాబు, పాటి రామారావు, రాములు, సీదీప్, అనంతరాములు, పెద భద్రయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే సర్వేలతో బెంబేలెత్తున్న మండల ప్రజలు



గ్రామపంచాయతీలో మాట్లాడుతున్న మండల ప్రజలు

టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్; హైదరాబాద్ నుండి వరంగల్ మీదుగా భద్రాచలం వరకు 4 వరసలు జాతియా రహదారి నిర్మాణం కోసం చేపడుతున్న సర్వేలతో మండలంలోని రోడ్డు ఇరువైపుల నివాసం ఉంటున్న ప్రజలు బెంబేలెతున్నారు. ఈ మేరకు గురువారం టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యలయంలో రోడ్డు ప్రక్కన నివాసం ఉంటున్న ప్రజలు, వ్యాపారస్తులు మాట్లాడారు. గత దశాబ్ధలుగా రోడ్లు భవానాల శాఖ నిబంధనలకు అనుగుణంగా ప్రధాన రహదారికి ఇరువైపుల 50 అడుగుల దూరంలొ దుకాణాలు, నివాసాలు నిర్మించుకున్నామని జాతియా రహదారి నిర్మాణంతో మేము అందరం రోడ్డున పడుతామని ఆవేదన వ్యక్తం చేశారు. జాతియా రహదారి నిర్మాణం చేపటినట్లు అయితే మండలంలోని 9వ మైల్‌తండా నుంచి బోమ్మనపల్లి గ్రామాల వరకు బైపాస్ రోడ్డును నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. లేనట్లు అయితే గ్రామ కుడలిలో జాతీయా రహదారి వేడలపు తగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మాజి సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, గుడిపూడి మోహన్‌రావు, కృష్ణర్జున్‌రావు, వెంకట్‌నారయణ, మూడ్ సంజేయ్, హనిఫ్, అంబాల బాబు, గజ్జేల రామశేఖర్, బాలయ్య గౌడ్, మాన్‌సింగ్, వీరు, తదితరులు పాల్గోన్నారు.

## ఆల్ ఇండియా పాసి సమాజ్ రాష్ట్ర నూతన శాఖ ఏర్పాటు

కొత్తగూడెం టౌన్,జనవరి 04,మనం న్యూస్: నూతన తెలంగాణ రాష్ట్రంలో ఆల్ ఇండియా పాసి సమాజ్ రాష్ట్ర నూతన శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగాంగ రాష్ట్ర నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను గౌరవపూర్వకంగా గురువారం కలిశారు. అనంతరం పాసి కులస్తుల సమస్యలు తెలిపారు. పాసి కులస్తులు సుమారు 120 సం॥రాల క్రితం బ్రిటీష్ పాలనలో ఉత్తర భారతదేశం నుండి ఇక్కడ ఉన్న బొగ్గుబావులలో పని చేయాడానికి వచ్చి స్థిరపడినారు ఆనాడు బొగ్గ బావులలో సరైన రక్షణ లేక వందలాది మంది పాసి కులస్తులు భూగర్భంలోని గనులలో సజీవంగా అమరులైనారు. ఆ అమ రుల త్యాగాలే నేటి సింగరేణి కాలరీస్‌కు పునాది అని నాయకులు తెలిపారు. కానీ నేటికి తెలుగు రాష్ట్రాలలో పాసి కులస్తులకి సరైన గుర్తింపు లేదని ఆవేధన చెందినారు. 1956లో భారత ప్రభుత్వం పాసికులస్తులకి స్త్రాచ్‌వరి ఆర్డర్ ద్వారా పాసి కులస్తులని ఎస్సీలుగా గుర్తించడం జరిగింది. నూతన తెలంగాణ రాష్ట్రంలోనైన పాసి కులస్తులని ఎస్సీలుగా గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వానికి పాసి సంఘం రాష్ట్ర నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాధే శ్యామ్‌పాసి, రాష్ట్ర కార్యదర్శి బాలప్రసాద్ పాసి, పట్టణ అద్యక్షులు సత్యనారాయణ పాసి, తదితరులు పాల్గొన్నారు.



## లంబాడీలను ఎస్టీలుగా గుర్తించవద్దు

టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్; మండలంలోని టేకులపల్లి, ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ, ఆదివాసి టిచర్స్ ఫెడరేషన్, నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో గురువారం స్యానిక తహసీల్ధార్ అంజం రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లంబాడ, సామజిక వర్గ కులానికి చట్ట బద్ధతలేదని ఎస్‌టి గుర్తింపు దాని రద్దు చేయుటకు, లంబాడ సామజిర, వర్గకులాన్ని ఎస్‌టి జాబితాలో చేర్చినందుకు వారికి ధృవికరణ పత్రాలు నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ల శ్రీనివాసరావు, కల్తి సత్యనారయణ, పాయం ఆనందరావు, మాడె బుచ్చయ్య, సూరయ్య, వెంకయ్య, జబ్బ విజయలక్ష్మి, తో లెం మల్లయ్య, పూనెం వెంకటేశ్వర్లు, గుమ్మడి సునిల్, ఈసం రామచంద్రయ్య, అనిత, వీరభద్రం, వినోద్ తదితరులు పాల్గోన్నారు.

## నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాండి

టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్;

నాణ్యమైన బోగ్గును సరఫర చేయాలని కోయా గూడెం ఓసి కోల్ ట్రాన్స్‌పోర్టు గుమస్తాల ఆధ్వర్యంలో గురువారం ప్రాజేక్టు అధికారి కాకరు వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుమా స్తాల సంఘం నాయకులు మాట్లాడుతూ నాణ్యమైన బోగ్గును సరఫర చేయాలని, షిఫ్ట్ ఇంచార్జ్ , జనరల్ మేనేజర్, ఓవర్‌మోన్‌లను అడిగినందుకు, మేము సరఫర చేసే బోగ్గును మాత్రమే తీసుకోవాలని, లేకపో తే మానేయండి అని సమాధానం ఇస్తున్నారని ఆవేద న వ్యక్తం చేశారు. ఇప్పటికైన నాణ్యమైన బోగ్గును సరఫర చేయాలని పివోని కోరారు.

## నిరుద్యోగ పాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్; మండలంలోని బోడు సెంటర్‌లో నిరుద్యోగ పాదయాత్ర గోడపత్రికను గురువారం టిజేఏసి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిజేఏసి మండల అధ్యక్షులు తేజావత్ మాన్ సింగ్ మాట్లాడుతూ స్ధానిక ఉద్యోగాలు స్ధానికులకే దక్కాలని, మన జిల్లా, మన ఉద్యోగంలో భాగాంగా తలపెట్టిన పాదయాత్ర ఈ నెల 8న భద్రాచలంలో ప్రారంభంమై, 9న ముగింస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి



నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, ఎస్‌కే గౌస్, రాం బాబు, రాజ, తదితరులు పాల్గోన్నారు.

# దినఫలం (జనవరి 5)

**మేషం** (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

**వృషభం** (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

**మిధునం** (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమెన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

**కర్కాటకం** (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

**సింహం** (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

**కన్య** (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

**తుల** (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

**వృశ్చికం** (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

**ధనస్సు** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

**మకరం** (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

**కుంభం** (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

**మీనం** (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

# పిహెచ్‌సిలో కాయకల్ప బృందం పర్యటన





సూజతనగర్,జనవరి 04,మనంన్యూస్: మండల కేంద్రంలోని సూజత నగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కాయకల్ప బృందం పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కాయకల్ప కార్యక్రమం ఏర్పాటు చేశారని కాయకల్ప స్టేట్ కమిటి మెంబర్ డా|| కోటి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణను పరిశీలించిన ఆయన ఆసుపత్రిలో పెంచుతున్నటువంటి మొక్కలను చుట్టుప్రక్కల వాతవరణ పరిస్థితులను షానిటేషన్, అప్కాపింగ్, వెస్ట్ మేనేజ్‌మెంట్, బయో మెడికల్, ఇన్‌పెక్షన్ కంట్రోల్ సపోర్టివ్ సర్విసెస్, హైజీవ్ ప్రమోషన్ అనే 6 అంశాలను ఆసుపత్రిలో పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలించామని నివేధికను ఉన్నతాస్థాయి అధికారులకు అందచేస్తామని అన్నారు. ఇందులో అత్యుత్తమైన వాటికి పురస్కారాలు అందచేస్తామని తెలిపారు. ప్రతి ఆసుపత్రి పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం ఉందని దీని కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటి మెంబర్ స్రులి డిఎంహెచ్‌వో దయానంద స్వామి , ఎంఎవో పోటు వినోద్, డా|| రాజశేఖర్, హెచ్‌ఈవో దుర్గ ప్రసాద్ , హెచ్ ఎస్ హరిసింగ్, ప్రమీల, కవిత, జానకి, సజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## లీడ్ ఇండియా 2020 అధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

సుజాతనగర్,జనవరి 04,మనం న్యూస్:లీడ్ ఇండియా 2020 అధ్వర్యంలో సర్వారం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రెండు రోజులు పాటు జరిగిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు.ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే నైపుణ్యాలను,మానవత విలువలను అలవార్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్ధి మానవత విలువలను ఇతరులకు సహయం చేసే గుణాన్ని రలిగి ఉండాలని ప్రతి విద్యార్ధి తమ జీవితంలో లక్ష్యాన్ని పెట్టుకొని ఆ లక్ష్య సాధన కొసం కృషి చేయాలని అన్నారు.కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు.లీడ్ ఇండియా 2020 కొత్తగూడె ట్రైనీ మేసేజర్ లకావత్ నరేష్ మాట్లాడుతూ వ్యక్తి అభివృద్ధి దేశాభివృద్ధి అనే నినాదంతో లీడ్ ఇండియా సంస్థ పని చేస్తుందని ప్రతి విద్యార్ధి అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకొని అయన అంత ఎత్తుకు ఎదుగాలని కోరారు.ఈ సంధర్బంగా సురేష్ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా బృంద సభ్యులు సురేంద్ర,డి అరుణ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్ధులు పాల్గోన్నారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శిగా అన్నవరపు కనకయ్య

### 30 మందితో నూతన కమిటి ఎన్నిక

కొత్తగూడెం,జనవరి 04,మనం న్యూస్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శిగా అన్నవరపు కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత రెండు రోజులుగా భద్రాచలంలో జరుగుతున్న మహనభలో ఈ ఎన్నిక జరిగింది.కార్యదర్శివర్గ సభ్యులుగా సున్నం రాజయ్య,మచ్చా వెంకటేశ్వర్లు,ఎజే రమేష్,యలమంచిలి రవికుమార్,గుగులోత్ ధర్మా,కొక్కెరపాటి పుల్లయ్య,అన్నవరపు సత్యనారాయణ,జిల్లా కమిటి సభ్యులుగా కాటబోయిన నాగేశ్వరరావు,ఎం జ్యోతి,కె బ్రహ్మచారి,మర్లపాటి రేణుక,జాటోత్ కృష్ణ,కారం పుల్లయ్య,కున్సోత్ ధర్మా,లిక్కి బాలరాజు,తానం రవీందర్,పిట్టల రవి,ఎస్‌ఎ సబీ,సరియం కోటేశ్వరరావు,కొర్సా చిలకమ్మ,రేపాకుల శ్రీనివాస్,ఎంబి నర్సారెడ్డి,కొండపల్లి శ్రీధర్,దొడ్డా రవి,యలమంచిలి వంశీకృష్ణ,జి పద్మ,నిమ్మల వెంకన్న,పిట్టల అర్జున్,బిఆర్ డాన్ కమిటి సభ్యులుగా ఉన్నారు.

## జనసేన వీరభిమాని సైకిల్ యాత్ర



వైరా జనవరి4 మనం న్యూస్: జనసేన వీరాభిమాని జూలు రుపాడు మండలం మాచినేనిపేట గ్రామానికి చెందిన లకావత్ రమేష్ జనసేన అధ్య క్షులు పవన్‌కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అకాంక్షతో తన స్వగృహం నుండి హైద్రబాద్‌లోని పార్టీ కార్యాలయం వరకు సైకిల్ యా త్రను చేయటానికి పూనుకోవటం జరిగిందని వైరా మనం ప్రతినిధులు ము త్యాల కోటేశ్వరరావు,రూరల్ రిపోర్టర్ దర్మపూరి రవితేజలతో ముచ్చ టించా రు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆజ్ఞాతవాసి సినీమా విడదలైనా తరువాత తెలంగాణ రాష్ట్రాన్ని పర్యటించే అవకాశం ఉందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నా సమస్యల పై పోరాటానికి సిద్దంగా ఉన్నారని అయన తెలియజేశారు.


## టిజెఎసి నిరుద్యోగ పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

భద్రాచలం, జనవరి 4, మనం న్యూస్: స్ధానిక జిల్లాలో ఉన్న పరిశ్రమలలో స్ధానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో గురువారం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా జెఎసి చైర్మన్ మల్లెల రామనాథం ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న భద్రాచలంలో పాదయాత్ర ప్రారంభించి 9న కొత్తగూడెంలోని అమరవీరుల స్తూపం వద్ద ముగిస్తామన్నారు. స్ధానిక నిరుద్యోగులకు జిల్లాలోని పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్ధానిక ఉద్యోగాల సాదన కోసం సాగిన ఉద్యమంలో ఎందరో యువతి యువకులు తమ ముందు జీవితాలను త్యాగం చేశారని రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు దాటిన వారి త్యాగాలకు విలువ ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దాగం ఆదినారాయణ, జగదీష్, పంపన శివప్రసాద్, వలాల భరత్, పల్లంటి రమేష్, జర్పుల ఉపేందర్, హాతీరాం, నునావత్ శ్రీకాంత్, శంకర్, దళిత సంఘాల నాయకులు అలవాల రాజా పెరియార్, గడ్డం సుధాకర్, అల్లాడి పాల్‌రాజ్, రావులపల్లి తిరుపతయ్య, మిరియాల లక్ష్మీనారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం మారినా వీళ్లు మారరా..?



దుమ్ముగూడెం, జనవరి4, మనం న్యూస్: దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలోని ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశా లలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అధికారుల, నాయకుల పేర్లతో వచ్చే ప్రజలకు ఇప్ప టికీ స్వాగతం పలకడం అధికారుల పనితీరుకు నిదర్శనం. తెలంగాణా రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇక్కడ అధికారులకి మా త్రం రాష్ట్రం పై మక్కువ తగ్గలేదు. ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠ శాలకు వచ్చే తల్లి తండ్రుల సమస్యలు పరిష్కరించేందుకు పాఠశాలలోని శిలా ఫకంపై అప్పిలేట్ అధికారి, సమాచార అధికారి పేర్లు కూడా మార్చకపోవడం గమనార్హం ఇకనైనా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంనే స్పందించి పాఠశాలలో ఉన్న ఉన్న పేర్లను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పెరల్స్ ఖాతాదారులకు నగదు చెల్లింపులు

కొత్తగూడెం టౌన్,జనవరి 04,మనంన్యూస్: పెరల్స్ ఖాతాదా రులకు నగదు చెల్లింపు విషయం పై పెరల్స్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి పెరల్స్ ఖాతాదారులకు నగదు చెల్లింపులు నేటి నుండి ప్రారంభించారాని ప్రతి ఒక్కరూ సెబి వెబ్ సైట్ ద్వారా, ఎస్ ఎంఎస్ 562632ద్వారా వారి యొక్క పాలసీ బాండ్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. సుదీర్గ నీరిక్షణ తర్వాత సెబి ఈ నిర్ణయం తీసుకొవడం పట్ల ఆ సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. పెరల్స్ ఖాతాదారులకు ఎటువంటి అందోళనకు గురి కావద్దని పేర్కొన్నారు. అందులో మొదటి విడతగా రూ.100 నుండి రూ. 2,500లు చెల్లించిన ప్రతి ఖాతాదారులు వారి యొక్క పూర్తి వివరాలను సెబి తెలియపర్చిన వెబ్ సైట్‌లో నమోదు చేసుకోగలరు అని తెలిపారు. పెరల్స్ ఖాతాదారులు అందరికి దశల వారిగా నగదు చెల్లింపు జరుగుతాయని తెలిపారు. ఖాతాదారులు నమోదు చేయవల్సిన వివరాలు. 1) పి,ఎస్,ఎల్ పాలసి పట్టా మీద ఉన్న పేరు, 2) రావాల్సిన పెట్టుబడి నగదు, 3) ఖాతాదారుల సెల్ నెంబర్ 4) పాలసీ బాండ్ నెంబర్ 5) ఆధార్ నెంబర్ లేదా పాన్ కార్డ్ నెంబర్ 6) బ్యాంకు ఖాతా నెంబర్, ఐఎఫ్.ఎస్ కోడ్ 7) ల్యాండ్ ఎలాట్‌మెంట్ అయిందా లేదా 8) కొత్తగా బ్యాంకు ఎకౌంట్ లావాదేవిలు 9) బ్యాంకు స్టేట్ మెంట్‌లో ఖాతాదారుల పేరు, అడ్రస్, ఎకౌంట్ నెంబర్, ఐఎఫ్ఎస్ కోడ్ క్లియర్‌గా కనిపించే విధంగా ఉండాలి నమోదు చేయడంలో ఏమైన సందేహాలు ఉంటే మీ దగ్గరలో ఉన్న పెరల్స్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతి నిధులను సంప్రదించాలని తెలిపారు. ఎవ్వరికి ఎటువంటి రుసుము చెల్లించల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కాసర్ల రామారావు, ప్రధాన కార్యదర్శి ఎంద్రి ఆది లక్ష్మి, ఉపాధ్యాక్షులు జగదీష్, వెంకటేశ్వర్లు, వీరన్న, స్వరూపా తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అండతోనే సిరియల్ తప్పుతున్నారు

టేకులపల్లి, జనవరి04, మనంన్యూస్;

కెవోసి నుండి ఇల్లందు సిహె చ్‌పికి బోగ్గు రవాణా చేస్తున్న అధికారుల అండతోనే టిప్పర్ లారీలు చెక్‌పోస్టు వద్ద డైరెక్ట్‌గా వచ్చి ఎల్‌ఎంలు రాసుకోని వెళ్తున్నారని కోయా గూడెం ఓసి టిప్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సురేందర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవోసి నుండి ఇల్లందు సిహెచ్‌పికి బోగ్గు రవాణా చేస్తున్న టిప్పర్లు సిరియల్‌ను తప్పించి కాటాలు పేట్టుకోవడం చేస్తున్నారని, వీటికి అధికారులే సహకరిస్తున్నారని అన్నారు. దీని వలన ప్రమాదాలు, వివాదాలు జరుతున్నాయని అధికా రులు వేంటనే పరిశిలించి తక్షణమే సిరియల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతల వితరణ



తల్లాడ జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని అన్నారు గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు భద్రా ద్రి కొత్త గూడెం జిల్లా అశ్వాపురం గ్రామానికి చెందిన కందుల దుర్గా ప్ర సాదరావు, ఉషారాణి దంపతుల కుమారుడు కృష్ణప్రణీత్ జ్ఞాపకార్థం పాఠ శాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు నేటి నుంచి పదోతరగతి పరీక్షల వరకు అల్పాహారం అందించుటకు రూ|| 12000 లు పాఠ శాల కు ఉపాధ్యాయుడు మాదినేని నర్సింహారావు ఆధ్వర్యంలో అన్నా రుగూ డెం సర్పంచ్ దొడ్డా నిర్మల, ఎంఈ.ఓ దామోదర్‌ప్రసాద్, ఎస్.ఎంసి చైర్మ న్ తిగుళ్ళ బసవయ్య ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎంఈ.ఓ మాట్లా డుతూ పదోతరగతి విద్యార్ధులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.యం. కె.కుమా ర్,ఉపా ధ్యాయులు పులి వెంకటేశ్వర్లు, రాజకుమారి, కృపానందం, కరుణ, అంజ నాదేవి, ప్రసాదరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ కార్యకర్త మృతి

మణుగూరు రూరల్, జనవరి 04, మనం న్యూస్ : మండలంలోని భగత్‌సింగ్‌నగర్ ఏరియాకు చెందిన సీపీఐ సీనీయర్ కార్యకర్త పులసాని సుగుణమ్మ ( 70 ) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. పార్టీ బలోపేతానికి పులసాని పిచ్చిరెడ్డి, సుగుణ దంపతులు చేసిన కృషి మరువలేనిదని అయోధ్య పేర్కోన్నారు. మృతురాలికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## రేపటి నుంచి శతచండీ మహాయాగం



కరపత్రాన్ని విడుదల చేస్తున్న కార్పొరేటర్ ఉటూకూరి లక్ష్మిసుజాత



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ఉటూకూరి లక్ష్మిసుజాత

ఖమ్మం, జనవరి 04, మనం న్యూస్: లోకకళ్యాణార్థం ఖమ్మం పట్టణంలో రేపటి నుండి(6వ తేదీ నుండి 8వరకు) మూడు రోజులపాటు శతచండీ మహా యాగం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సోమరాజు రాంకిషన్ రావు, 35 వ డివిజన్ కార్పొరేటర్ ఉటూకూరి లక్ష్మీ సూజత - రవికాంత్ , సోమరాజులు ఖమ్మంలోని గాయత్రి భవన్ లో గురు వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... అతి అరుదుగా నిర్వహించే ఈ శతచండీ మహాయాగాన్ని శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి పర్యవేక్షణలో మూడు రోజులపాటు ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ యాగం నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఖమ్మం పట్టణ ప్రజలందరికీ మేలు కలగాలని, అందరి క్షేమం కోసం ఈ యాగ నిర్వహణకు సంకల్పించినట్లు చెప్పారు. ఈ బ హత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా పాల్గొని ఆ జగన్మాత అనుగ్రహం పొందాలని కోరారు. 6వ తేదీ ఉదయం 8 గంటలకు గురుపూజా, గణపతిపూజ, పుణ్యవచనం తదితర కార్యక్రమాలతో శ్రీ రుద్రస్వాహాకార పూర్వక శతచండీ మహాయాగం ప్రారంభమవుతుందని, 7వ తేదీ రుద్ర, చండీ పారాయణం, లక్షపుష్పార్చన, మహాలింగార్చన, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు ఉంటాయని, 8వ తేదీన చండీ హవనం, పూర్ణాహుతి, శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి అనుగ్రహ భాషణం తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. అనంతరం నిర్వాహకులు యాగశాల ఏర్పాట్లు పరిశీలించారు.

## కుమ్మరిసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ







మణుగూరు, జనవరి 04, మనం న్యూస్ : మణుగూరు మండలలోని ఎస్ఆర్‌కే స్కూల్‌లో కుమ్మరిసంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వనజీవి దరిపల్లి రామయ్య పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. అయనను స్ఫూర్తిగా తీసుకొని అందరు చెట్లు నాటి మన ముందుతరాలకు కూడా ఉపయెగపడేలా వుండాలి అని ఆయన అన్నారు. అదేవిధంగా కుమ్మరి కులస్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేకేసీఆర్ వెనుబడిన కులాలను ప్రోత్సహించి వారికి అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి, వారు ముందుకు వెళ్లేందుకు కేసీఆర్ అని విధాలుగాకృషిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యంబాబు, ఎఎంసీ డైరెక్టర్ వట్టం రాంబాబు, పట్టణ కార్యదర్శి పెద్ది నాగకృష్ణ, పల్లపు తిరుమలేష్, మాదాడి రాజేష్, అబ్దుల్లా, మీరాసాహెబ్, పూజారి సోమయ్య, డీఆర్‌బీ చారి, మారెమ్మ, బర్ల సురేష్, మిట్టపల్లి కిరణ్, రాంబాబు, మైబ్ , క్రిష్ణవేణి, గడ్డం రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సత్తు బడుతున్న సర్కారు బడులు!



మొదటిపేజీతరువాయి

సౌకర్యం కల్పించడం, విద్యుత్ సౌకర్యం కల్పించటం వంటి పలు సమస్యలను ప్రభుత్వం గత రెండేళ్లుగా పరిష్కరించింది.ప్రభుత్వ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు డిమాండ్ చేయడంతో గత ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించారు. ప్రభుత్వం పాఠశాల్లోని విద్యార్థులు ఇన్ని వసతులు కల్పించిన మండలంలోని ఎక్కువ మంది పిల్లలను తమ తల్లిదండ్రులు జూలూరుపాడు, కొత్తగూడెంలోని ప్రయివేట్ పాఠశాలలవైపు మొగ్గుచూపుతున్నారు.

**ఉపాధ్యాయుల పనితీరు......:**

జూలూరుపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకుండా ఖమ్మం, కొత్తగూడెం తదితర పట్టణాల్లో నివాసం ఉంటూ రోజు ప్రయాణం చేస్తూ విధులకు హాజరవుతున్నారు. వీరు స్థానికంగా లేకపోవటం వల్లనే....సమయపాలన పాటించటం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. విద్యార్థి సంఘాలు సైతం ఉపాధ్యాయుల సమయపాలన, పనితీరుపై ఉన్నతాధికారులకు పలు దఫాలుగా ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుల హడావుడి ప్రయాణాలు మూలంగానే సమయపాలన పాటించటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కొంత మంది ఉపాధ్యాయులు విధులకు హజరవుతూ విద్యార్థులకు సక్రమంగా బోధించటం లేదని ఆయా....గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ముందుగా ఉపాధ్యాయుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించమని చెప్పండి, అప్పుడు మా పిల్లలను కుడా చేర్పిస్తామని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. మండలంలో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని ఏఐయస్ఎఫ్, యస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు ఇక్కడ రెగ్యూలర్ అధికారిని నియమించాలని ఉన్నతాధికారులకు విన్నపాలు ఇచ్చారు.

**హేతుబద్ధీకరణకు విద్యాశాఖ కసరత్తు.....?**

రేషనలైజేషన్ కోసం విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. టీఆర్టీ కంటే ముందే రేషనలైజేషన్ ప్రక్రియ చేయటం వల్ల మిగులు ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య ఎక్కువగా వున్న పాఠశాలలకు పంపే అవకాశం వుంది. 10మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న ప్రాథమిక, 20మంది కంటే తక్కువగా ఉన్న ప్రాథమికోన్నత, 30మంది కంటే తక్కువగా ఉన్న పాఠశాలల వివరాలతో కూడిన నివేదికను ఈ నెల 10వ తేదీలోగా ఆయా....జిల్లాల విద్యాశాఖాధికారులు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు పంపాలని ఆదేశాలందటంతో హేతుబద్ధీకరణ ప్రక్రియకు రంగం సిద్ధమైందని అనిపిస్తుంది. విద్యార్థుల వివరాలతోపాటు సమీప పాఠశాలల వివరాలు, రోడ్లు,రవాణా సౌకర్యాలు తదితర వివరాలు కూడ అందజేయాలని

సంబంధిత అధికారులు ఆదేశించినట్లు తెలుస్తుంది. దానికి అనుగుణంగా మండల విద్యాశాఖ అధికారులు మండలంలో ఉన్న పాఠశాలల యూడైస్ లెక్కలు సేకరించారు.



జూలూరుపాడు మండలం: మొద్దులగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు 4గురు, గంగారం తండాలో 4గురు,రేగళ్ల తండాలో 5గురు,శంభునిగూడెంలో 6గురు, మాచినేనిపేట తండాలో 8మంది తదితర పాఠశాల్లో కొన్ని విలీనం, మరికొన్ని మూతబడనున్నాయి. గతంలో 2012లో జరిగిన స్కూళ్ల రేషనలైజేషన్ ప్రకియ మూలంగా కొత్తూరు, రామక్రిష్టాపురంలోని పాఠశాలలు మూతబడి, ఆ భవనాలు ఇప్పుడు పశువుల పాకలుగా మారిపోయినవి. అదేవిధంగా ఇప్పుడు కూడా మండలంలో మరికొన్ని పాఠశాలలు మూతబడి, భవనాలు నిరుపయోగంగా మారనున్నాయి. ప్రాథమికోన్నత పాఠశాల్లో విద్యార్థులు అనంతారంలో 55మంది,సూరారంలో 49మంది, బేతాళపాడులో 30మంది, వినోభానగర్‌లో 46మంది, కొమ్ముగూడెంలో 60మంది ఉన్నారు. మండలంలో ఉన్న ఉన్నత



పాఠశాలలు జూలూరుపాడు, పాపకొల్లు, పడమట నర్సాపురం, గుండెపుడి తదితర గ్రామాల్లో ఉన్నాయి. గుండెపుడి ఉన్నత పాఠశాల్లో 79మంది విద్యార్థులు ఉన్నారు.

**చర్చనీయాంశమైన విలీనం.......:**

గతంలో సమీప పాఠశాలల వివరాలు తెరమీదకు రావడంతో ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకించారు.అప్పుడు పది మందిలోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండటం వల్ల కొన్ని వేల రూపాయలు ప్రజాధనం వృధా అవుతుందనే విమర్శలు వినిపించాయి. అదేవిధంగా ఉపాధ్యాయులు ఒకేచోట సంవత్సరాల తరబడి పనిచేయటం మూలంగా అక్కడ పాతుకుపోయి, తమ సొంత పనులు చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి.కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగాను ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా అదేవిధంగా ఉపాధ్యాయులు పదవీ విరమణ పాఠశాలల్లో కూడా ఖాళీ పోస్టులు భర్తీ కాకుండా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీచేయటానికి రేషనలైజేషన్ ఒకటే మార్గమని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలు కూడా సమీప పాఠశాలల్లో విలీనం చేయడంతోపాటు విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించటం వల్ల తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కాకపోవచ్చు అనే దోరణిలో ప్రభుత్వం ఉన్నట్లుంది. విద్యా సంవత్సరం చివరిలోనైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలను ఒప్పించి రేషనలైజేషన్ ప్రక్రియను చేయనున్నదని తెలుస్తుంది.

**భవిష్యత్తులో ఉపాధ్యాయ పోస్టులు....?**

స్కూళ్ళ హేతుబద్ధీకరణ జరిగితే కొన్ని పాఠశాలలు విలీనం, మరికొన్ని మూతబడే అవకాశం. ఈ ప్రక్రియలో భాగంగా మిగిలిన ఉపాధ్యాయులను వేరే ఇతర శాఖలకు పంపిస్తారో....? ఎమీ చేస్తారో....? తెలియాల్సివుంది. ఇటువంటి పరిణామాలు నేపథ్యంలో రానున్న కాలంలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ ఉద్యోగం కష్టతరమే.

మండల విద్యాధికారి: మనం ప్రతినిధి మండల విద్యాధికారి బి.వెంకట్‌ను వివరణ అడుగగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారని తలిపారు. రేషనలైజేషన్ ప్రక్రియ గురించి ఎటువంటి సమాచారం, ఆదేశాలు అందలేదన్నారు.

# చెబుతున్నాం...పరిష్కరించండి

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ : మూడు రోజులుగా జనంతో టి.మాస్ నడుస్తోంది. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా టి.మాస్ జిల్లా నాయకులంతా గ్రామాల్లో సర్వే బాట పట్టారు. ఈ సందర్భంగా అనేక సమస్యలు వెలుగు చూశాయి. ఇవి మొత్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నవే. వీటి పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు టి.మాస్ నేతలు పేర్కొంటు న్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. వీటి ఫలాలు కింది స్థాయిలోకి వెళ్లడం లేదు. దీంతో పల్లెల్లో ఎస్సి, ఎస్టి, బడుగు, బలహీన వర్గాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపిస్తోంది. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడంతో పాటూ దీర్ఘకాలిక సమ స్యలకు పరిష్కార మార్గం చూపడం లేదు. ఈ నేపథ్యంలో జనవరి నెలంతా జనంలోనే అంటూ టి.మాస్ నాయకులు పల్లె బాట పట్టారు.

**సర్వేలో వెలుగు చూసిన సమస్యలివే....**

ఖమ్మం నగరంలోని ముస్తాఫానగర్‌లో బ్రిటీష్ కాలంలో నిర్మించిన ఏనుగంట బ్రిడ్జిని మరమ్మ తులు చేయాలి. ఈ బ్రిడ్జిని వినియోగంలోకి తెస్తే ముస్తాఫానగర్, శ్రీనివాసనగర్, 14వ, 37వ డివిజన్ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

48వ డివిజన్‌లో అండర్ బ్రిడ్జి సమస్య దీర్ఘకాలికంగా ఉంది. రైల్వే ట్రాక్ పక్కన ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని గ్రీన్‌బెల్ట్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వైరా మండలం గండగలపాడు గ్రామంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు నిర్మించుకున్నారు. వారికి ఇంతవరకూ బిల్లులు రాలేదు. సంవత్సరం నుండి ఉపాధీ హామీ బిల్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సి, బీసిలలో కొత్తగా పెళ్లైనా జంటలకు ఇండ్ల స్థలాల సమస్య నెలకొంది.

**కొణిజర్ల మండలంలో...**

కొణిజర్ల మండలం లక్ష్మీపురం, తీగల బంజర, దిద్దుపూడి, జమ్మికోయబంజర, పల్లిపాడు, సిద్ధి క్‌నగర్ గ్రామాల్లో సమస్యల తిష్ట వేసింది. లక్ష్మీపురం, చిన్నమునగాలలో దళితుల శ్మశాన వాటి కకు జాగా లేదు. దళితపేటల్లో, గిరిజన తండాల్లో సిసి రోడ్ల సౌకర్యం లేదు. లక్ష్మీపురంలో జాబ్ కార్డులేక ఉపాధి హామీ పథకానికి నోచకోవడం లేదు. దీని వల్ల మరుగుదొడ్డి మంజూరు కాక నిర్మించుకోలేదు. ఈ సాకుతో అధికారులు విద్యుత్ సౌకర్యం నిలిపివేశారు.

కొణిజర్ల మండలంలో రీ షెడ్యూల్ రుణాల మాఫీ కోసం సుమారు 1600 మంది రై తులు ఎదురు చూస్తున్నారు.

వైరా చెరువులో నాణ్యమైన చేపపిల్లలు పోయకపోవడంతో మత్స్యకారులకు ఉపాధి తగ్గుతోంది. గతంలో నాలుగు నెలలపాటు చేపల వేటతో ఉపాధి దొరి కేది. ఇప్పుడు 20 రోజులకే పరిమితం కావడంతో వేరే పనులకు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వైరా చెరువులో నాణ్యమైన చేపపిల్లలను వదలాలని కోరుతున్నారు.

కొణిజర్ల మండలం లక్ష్మీపురం, తీగలబంజర గ్రామంలోని గిరిజనుల్లో భూమి లేక ఆడపిల్లలనూ పనికి తీసుకెళ్తున్న సమస్య నెలకొంది. లక్ష్మీపురంలో దళితులు, బిసిలు పోడు వ్యవసాయం చేస్తున్నారు. వారికి భూమిపై హక్కు లేకుండా పోయింది. హక్కు పత్రాలు కల్పించాలని కోరుతున్నారు.

**కల్లూరు మండలంలో....**


కల్లూరు మండలంలో గత ప్రభుత్వ కాలంలో ఇళ్లు కట్టుకున్న ఇందిరమ్మ ఇళ్లకు నేటి వరకూ బిల్లులు చెల్లించలేదు. చాలా మంది స్లాబ్ లెవల్ వరకు కట్టుకుని బిల్లులు రాక అసంపూర్తిగా వదిలేశారు. ఈ సమస్య పేదలను పట్టి పీడిస్తోంది. అనేక గ్రామాల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డ్రయినేజీ వ్యవస్థ సరిగా లేక ఇబ్బందులు పడుతు న్నారు.

కల్లూరు మండలం రఘునాధబంజర కొంతమంది పేద దళితులు సాగు చేసు కుంటున్న అసైన్డ్ భూములను ప్రభుత్వం గుంజుకుని బోర్డులు పెట్టింది. ఈ భూమిని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు దళితులు తెలి పారు. జీవనాధారమైన భూమిని లాక్కుంటే తామెలా జీవించాలని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కల్లూరులోని శాంతినగర్, అంబేద్కర్‌నగర్, చెన్నూరు గ్రామాలతో పాటూ ప్రతి గ్రామంలోనూ ఇళ్లస్థలాల సమస్య ప్రజలను వేధిస్తోంది. దళి తులకు మూడెకరాల పంపిణీ ఊసే లేదు.



కొణిజర్ల మండలంలో సమస్యలు తెలుసుకుంటున్న టి.మాస్ నాయకులు



టి.మాస్ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్

**సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ : యర్రా శ్రీకాంత్ ,టి.మాస్ జిల్లాకన్వీనర్**

సర్వేలో వెలుగు చూసిన సమస్యల పరిష్కారానికి టి.మాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం. సర్వేలో ముఖ్యంగా ఆర్థిక, సామాజిక, ఆధిపత్య, పోడు సమస్యలు తమ దృష్టికి వచ్చాయి. ఈ సమస్యల పరిష్కరించాలని ఈ నెల 11, 12 తేదీల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందచేస్తాము. 16, 18 తేదీల్లో తహ శీల్దార్ కార్యాలయాల్లో వినతిప్రతాలు అందచేస్తాం. 19న తహశీల్దార్ కార్యాలయం, 22న కలెక్ట రేట్ ముట్టడి ఉంటుంది. అప్పటికీ పరిష్కరించకపోతే భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రక టిస్తాం.

# సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి వ్యక్తి సమిష్టి బాధ్యత

### పోలీస్ కమిషనర్ తప్సీర్ ఇక్బాల్
### రూరల్ పోలీస్ స్టేషన్‌లో 32 సీసీ కెమెరాల ఎల్‌సీడీ ప్రారంభం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్



ఎల్‌సీడీని ప్రారంభిస్తున్న సీపీ

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: నేరాలను నిరోదించడంతో పాటు పట్టణ, గ్రా మీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పోలీస్ కమీషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేష న్‌లోని 32 సీసీ కెమెరాల అనుసందానంతో ఏర్పాటు చేసిన ఎస్‌సీడీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... ప్రజల శాంతి యుత సమాజ నిర్మాణం కోసం స్థానిక దాతలు ముందుకువచ్చి ఆధునీక టెక్నాలజీ గల సీసీ కెమెరాలు ఏర్పాటులో సహయ సహకారాలు అందించడం అభినందనీయమ న్నారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌ను ఆదర్శంగా నిలిపేందుకు హైద్రాబాద్ తరహా ఆధునీక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మంలో నేరం చేయాలంటే నేరస్తుల్లో భయం కలిగేలా పోలీస్ వ్యవస్థను టెక్నాలజీతో ఆధునీకరిస్తున్నామన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాల ఏర్పాటు అనేది ప్రతి వ్యక్తి తమ సమిష్టి బాధ్యతగా తీసుకొని తమవంతు కర్తవ్యంగా సురక్షిత సమాజం నిర్మాణ కోసం చేయూతనీవాలన్నారు. అడిషనల్ డీసీపీ కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.... ఒక సీసీ కెమెరా వంద మంది కానిస్టేబుళ్ళతో సమానమన్నారు. 24 గంటలు రక్షణ ఇచ్చే సీసీ కెమెరాలు అన్ని గేటెడ్‌కమ్యూనిటీ హౌజ్‌స్, విద్యాసంస్థలు, అపార్టుమెంట్స్, షాపింగ్ మాల్స్, సినిమాహాల్స్, ప్రైవేటు ఆసుపత్రులు, వాణిజ్య వ్యాపారా, ఆర్థికలావాదేవీలు నిర్వహించే సముదాయాల్లో తప్పనిసరిగా సీసీ టీవి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దాతల గ్రైనైట్ అసోసియేషన్స్ , చైనా ఫ్యాక్టరీ, కేబుల్ నిర్వహకులకు ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి, సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై చిరంజీవి, స్థానిక ఎంపీపీ మేళ్ళ చెర్వు లలిత, జడ్పీటీసీ దారావత్ భారతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

## నగరంలో పార్కులను సందర్శించిన మేయర్, కమిషనర్, అసిస్టెంట్ కలెక్టర్

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: నగరంలోని 14వ డివిజన్ పోలీస్ కళ్యాణ మండపం దగ్గరలోని మున్సిపల్ పార్కును, గాంధీ పార్కును నగర మేయర్ డాక్టర్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్ ఝా, అసిస్టెంట్ కలెక్టర్ హనుమంతు తో కలిసి గురువారం పరిశీలించారు. పోలీస్ కళ్యాణ మండపం దగ్గర లోని పాకబండ పార్కులో అవసరమైన మొక్కలు ఏర్పాటుతో పాటు సిమెంటు బల్లాలు, గ్రీనరీ, లైట్లు ఏర్పాటు చేయాలని ఏఈ రంగారావును ఆదేశించారు. విశాలమైన స్థలం ఉన్నందున అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం గాంధీ పార్కులో మొక్కలు అంటుగట్టే విధానాన్ని వారు పరిశీలించారు. అన్ని పార్కుల్లో కంపౌండు వాల్స్ ప్రక్కన పూల మొక్కలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**– ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ లో పాల్గొన్న మేయర్, కమిషనర్, అసిస్టెంట్ కలెక్టర్...**

అనంతరం నగరంలోని 11 నుండి 25 డివిజనల్లో నిర్వహించిన ఎస్సీ కార్పోరేషన్ లోన్స్ కొరకు ఏర్పాటు చేసిన గ్రామ సభలో వారు పాల్గొన్నారు. లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలను సిబ్బందికి అందజేయలన్నారు. ఈ గ్రామసభల్లో 11 నుండి 25 డివిజన్ల కార్పోరేటర్లు, డిప్యూటి మేయర్ బత్తుల మురళి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ, కేఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కిరసిన్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య

`బూర్గంపాడు, జనవరి4, మనం న్యూస్: కిరసిన్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం బూర్గంపాడులో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న బత్తిని బాలరాజు 45 సం॥రాలు పేయింటింగ్ పనిచేసుకుంటూ జీవనం చేసుకుంటున్నాడు మండలంలోని పాముల సాయిబు వీధిలో నివశిస్తున్న బాలరాజు బుధవారం రాత్రి విగతజీవిగా మారడం పలువురిని కంటతడిపెట్టించింది బాలరాజుకు ఒక బాబు, పాప ఉన్నారు. సంవత్సరం క్రితం బాలరాజు అబ్బాయి అనారోగ్యంతో మృతిచెందడంతో యావత్ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. ఆర్థిక ఇబ్బందిలో, ఆనారోగ్యం తెలియదు కానీ ఆత్మహత్య చేసుకోవడం వెనుకాల కారణం తెలియాల్సింది. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైన్స్‌ఫెయిర్ నిర్వహించడం అభినందనీయం

`బూర్గంపాడు, జనవరి4, మనం న్యూస్: విధ్యార్థులకు సైన్స్‌ఫెయిర్‌లు నిర్వహించి వారికి ఉత్తేజపరచడం అభినందనీయం అని వనజీవి రామయ్య అన్నారు. గురువారం బూర్గంపాడులోని జూనియర్ కళాశాలలో 48వ వార్శికోత్సవం, 6వ విధ్యా ప్రదర్శిణకు ముఖ్య అతిధులుగా పినపాక యంయల్‌ఏ పాయం వెంటేశ్వర్లు, వనజీవి రామయ్య, వృక్షశా అధ్యాపకులు కోటేశ్వరావులు హాజరైయారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభత్వ కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు. సైన్స్‌ఫెయిర్ ద్వారా విధ్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని, ప్రతిభను వెలికితీస్తుందన్నారు. తద్వారా విధ్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశాలు నిండుగా ఉన్నాయన్నారు. కళాశాలలో అత్యధిక అడ్మిషన్‌లు ఉత్తీర్ణత సాధించే దిశగా ఎనలేని కృషిచేస్తున్న ప్రిన్సిపాల్‌ను, అధ్యాపకులను అభినందించారు. అనంతరం వనజీవి రామయ్యకు 10కేజీల విత్తనాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, సులోచన, వెంకటేశ్వర్లు,కల్పన, బూర్గంపాడు జడ్పీటీసీ విజయగాంధీ, యంపిపి రోషిరెడ్డి, యంపిటీసి సర్వేశ్వరావు, పంచాక్షరయ్య, వంశీ, ఏఓ చైర్మన్ నిర్మల పాల్గొన్నారు.

## ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం

భద్రాచలం, జనవరి4, మనం న్యూస్: భద్రాచలంలో తెలంగాణా గిరిజన అభ్యూదయ సంఘం భవనంలో గురువారం ఆదివాసి జెఏసి సమావేశం ఆదివాసి జెఏసి కో కన్వీనర్ కొర్సా చినబాబు దోర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసి జెఏసి పట్టణ కన్వీనర్ పూనెం కృష్ణదొర మాట్లాడుతూ ఈ నెల 8న మండల రెవెన్యూకార్యాలయం ముట్టడి, ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసి మహిళలు, యువకులు,విధ్యార్థులు సామూహికంగా దసలవారీ పోరాటంలో పాల్గొనాలన్నారు. లంబాడీలను యస్టీ జాబితా నుండి తొలగించాలని, తోలగించేవరకూ పోరాటం ఆగదని అన్నారు. భద్రాచలం పట్టణంలో 7వ సెగ్మెంట్‌లో జరుగుతున్న ఉపఎన్నికల్లో ఆదివాసి మహిళా అభ్యర్థులకే ఓటు వేయాలని గిరిజనులను, గిరిజనేతరులను కోరారు. ఈ కార్యక్రమంలో ఊకె శ్రీరాములు, జగ్గా పుల్లయ్య, సోందె రవికుమార్, కోంద్రు సుధారాణి, జలకం వెంకట్, కుమారి, అట్టం కమల, రామలక్ష్మి పాల్గొన్నారు.

## పర్మనెంట్ ఆటో అడ్డాల ఏర్పాటుకు ట్రాపిక్ ఏసీపీకి వినతి

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: నగరంలో పర్మనెంట్ ఆటో అడ్డాలు లేక ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నగరంలోని కాల్వోడ్డు లో పర్మనెంట్‌గా ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలని, అలాగే నగరంలో కూడా ప్రధాన కూడళ్ళలో పర్మనెంట్ ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలని గురువారం ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్‌ను టిఆర్ఎస్‌కేవి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ కోరుతూ ఏసీపీ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కేవి- టిఏటియు ఆటో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, రాము, నాయకులు మహేష్, సత్తారు, బ్రహ్మం, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి : టీఆర్ఎస్



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్

కొణిజర్ల జనవరి 4, మనం న్యూస్ : రానున్న పంచాయతీ ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం కొణిజర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో పోట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎక్కువ సమయం ప్రజలతో గడపాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని అన్నారు. రైతులకు బాసటగా నిలిచేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారని అన్నారు. త్వరలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న పల్లె నిద్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఏఎంసి వైస్ చైర్మన్ రాయల పుల్లయ్య, కొణిజర్ల వైస్ ఎంపిపి తాళ్లూరి చిన్న పుల్లయ్య, నాయకులు సూతగాని జైపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోసూరి శ్రీను, కొనకంచి మోష, మండల నాయకులు పెరికపల్లి శ్రీను, పోట్ల వెంకటేశ్వర రావు, నామా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత కోసం బయోమెట్రిక్ విధానం

**● తహసీల్దార్ జక్కని స్వర్ణ**



జూలూరుపాడు, జనవరి 04 : మనం న్యూస్: శుక్రవారం జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామంలో రేషన్ బయోమెట్రిక్ విధానాన్ని తహశీల్దార్ జక్కని స్వర్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈపాస్ విధానంతో(యంత్రాలతో) ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత సులభతరం అవుతుందని అన్నారు. ఈ యంత్రాలను ఉపయోగించటం వల్ల పనిలో పారదర్శకత ఉండటంతోపాటు పనులు సులభతరం అవుతాయని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆధునిక సాంకేతికతను ప్రభుత్వం ప్రజలకు పారదర్శకతో కూడిన మెరుగైన సేవలు అందించుటకు అన్ని శాఖలలో ప్రవేశపెడుతుందన్నారు. రేషన్ కార్డుదారులు రేషన్ సరుకులు కోసం వచ్చినప్పుడు తమ వెంట ఆధార్ కార్డు తీసుకొచ్చి, వేలుముద్రలు ఇవ్వాలని తెలిపారు. మండల పరిధిలోని 18 మంది రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశామన్నారు. ఈ యంత్రాల వినియోగం పట్ల రేషన్ డీలర్లకు శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం గ్రామ సర్పంచ్ భూక్యా జ్యోతి, రేషన్ షాప్ డీలర్ భుక్యా పద్మా, గలిగ చంటి, మౌళిక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో స్టాటర్ల తొలగింపుపై రైతులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న వ్యవసాయ విస్తరణాధికారి నరేష్

కల్లూరు టౌన్ ,జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆటో స్టాటర్ల తొలగింపు పై రైతు సమన్వయ సమితుల ద్వారా రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కె.నరేష్, ఎస్‌కె. హుస్సేన్‌సాహెబ్‌లు మాట్లాడుతూ.... రైతులు తమ పంటల అవసరాలకు తగినంత నీటిని మాత్రమే వాడుకోవాలని, ఆటో స్టాటర్లను తొలగించుకోవాలని, ఆరుతడి పద్దతుల్లో పంటసాగు చేస్తే అధిక దిగుబడులు సాధిచడమే కాకుండా, భూగర్భజలాల కాపాడుతోవచ్చని, సూక్ష్మపోషక లోపాలు ఆధిగమించవచ్చన్నారు. జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చందర్‌రావు మాట్లాడుతూ... రైతులు ఆటోస్టాటర్లను తొలిగంచుకొని కేపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ లక్కినేని రఘు మాట్లాడుతూ.... కేపాసిటర్లు అమర్చుకోవడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కోఆర్డినేటర్ హనిమరెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు, ఏఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వెలికిసీతకే టీ-మాస్



వేంసూరు,జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని వెంకటాపురం సిపిఎం గ్రామ శాఖ సమావేశం గురువారం షేక్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో ఫ్రజా సమస్యలు వెలికితీతే తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఫోరం(టిమాస్) ఆవిర్భావం జరిగిందని, ప్రజల్లోకి టిమాస్ ను సిపిఎం కార్యకర్తలు తీసుకువెళ్లాలని సిపిఎం మండల కమిటి సభ్యులు, టిమాస్ మండల కన్వీనర్ మల్లూరి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాషా, షరీఫ్, మార్నావలి, కమాబ్‌బీ, వెంకటేశ్వరరావు, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

## ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుచేయాలి టిఎస్‌యూటిఎఫ్

అశ్వారావుపేట టౌన్, జనవరి4 (మనంన్యూస్)అశ్వారావుపేటలో ట్రెజరి కార్యాలయం ఏర్పాటు చేయాలని టీఎస్‌యూటిఎఫ్ డిమాండ్ చేసింది. గురువారం పట్టణంలో యూటిఎఫ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసంధర్భంగా యూటిఎప్ ప్రదాన కార్యదర్శి కె.హరినాధ్ మాట్లాడుతూ అశ్వారావుపేటకు ట్రైజరి కార్యాలయం మంజూరైనా నిర్మాణం చేయడానికి అధికారులు ఆలస్యం చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయం లేక ప్రభుత్వ ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్ ఉత్తర్వులు వచ్చినా నేటి వరకు ప్రభుత్వం ఉద్యోగన్నతులు ఇవ్వటంలేదని తెలిపారు. వెంటనే సర్వీస్ రూల్స్ అమలు చేసి ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిదం గా సీపిఎస్ విదానాన్ని రద్దు చేయాలని కోరారు. అనంతరం 2018 టీఎస్‌యూటిఎఫ్ క్యాలెండరును ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎన్.సురేష్, టి.శ్రీనివాస రావు, టి.వీరేశ్వరరావు, జిల్లా కార్యదర్శి హాతీరాం,షర్మిలా,జమీనాగేగం,సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ కార్మికులకు రక్షణ కరువు

మణుగూరు, జనవరి 04, మనం న్యూస్ : భద్రాద్రి పవర్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రక్ష లేకుండా పోతుంది. తరుచూ ఏదో ఒక ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం లేక గాయాలపాలవడం జరుగుతూ వస్తున్నప్పటికీ రక్షణ చర్యలు చేపట్టడంలో అధికారుల విపలమౌతున్నారు.ప్లాంట్ ప్రక్కనే ప్రధాన రహదారి ఉండడంతో భారీ వాహనాల నడుమ కార్మికులు ఇబ్బందులు గురౌతున్నారు. అంతేకాకుండా కాంట్రాక్టులు పొందిన యాజమానులు వారి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించడం లేదని సమాచారం. ప్లాంట్‌లో విధులు నిర్వహించడానికి వెళ్లెందుకు ఉపయోగించే కన్వీనెన్స్ వాహనాల్లో కార్మికులను గొర్రెలు కుక్కినట్లు కుక్కి తీసుకువెళ్తున్నారు. జరగకూడని ప్రమాదాలు జరిగితే భాధ్యత ఎవరు వహిస్తారని కార్మిక నాయకులు అంటు న్నారు. వాహనాలకు పత్రాలు, డ్రైవర్లకు లైసెన్సులు లేకుండా నడుపుతున్నట్టు సమాచారం. గతంలో సిస్కాన్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదవ శాత్తు మృత్యువాత పడటం జరిగింది. అయినా పద్దతి మార్చుకోని కాంట్రాక్టరు అదే తరహాలో వ్యవహరించడం జరుగుతుంది. ఇలా ప్లాంట్‌లో అనేక విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కరువౌతుంది. ఈ విషయాలపై అధికారులు చర్యలు చేపట్టి కార్మికుల భవితవ్యంపై దృష్టి సారించాలని కార్మికుల రక్షణను పట్టిం చుకోని కాంట్రాక్టరుపై చర్యలు చేపట్టాలని కార్మిక నాయకులు కోరుచున్నారు.


ఒకే వాహనంలో 60మందికి పైగా కార్మికులను తీసుకువెళ్తున్న దృశ్యం

# ఓసీ పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు


నిర్వస్థితులకు నచ్చ చెబుతున్న ప్రాజెక్ట్ ఆపీసర్ లలిత్‌కుమార్

మణుగూరు రూరల్, జనవరి 04, మనం న్యూస్ : మణుగూరులో నూతనంగా ప్రారంభించిన మణుగూరు ఓసీ బాధితులకు , రైతులకు నష్ట పరిహారం చెల్లించకుండా పనులు చేస్తున్నందుకు నిరసనగా పాత మణుగూరు గ్రామస్తులు గురువారం వాహనాలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిహారాలు చెల్లించకుండా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాలయాపన చేస్తుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసారు. రెండు పంటలు పండే భూమిని ప్రభుత్వానికి ఇచ్చి నిర్వస్థితులయ్యామని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయం తెలుసుకున్న ప్రాజెక్టు ఆఫీసర్ లలిత్‌కుమార్ ఘటనాస్థలానికి చేరుకొని నిర్వస్థితులతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికై ఆర్డీవో తో మాట్లాడి పరిహారం వచ్చేవిధంగా చేస్తానని హమీ ఇవ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో దొబ్బల సీతమ్మ, నర్సింహరావు, వెంకటప్పయ్య, ప్రమీల, రాంబాయమ్మ, కోప్పుల వాసు, మంగసాయి తదితరులు పాల్గోన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి : ఎంఆర్‌పిఎస్

భద్రాచలం, జనవరి 4, మనంన్యూస్: భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ భద్రాచల పట్టణ కమిటి ఆద్వర్యంలో గురువారం ప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా ఖాళీ ప్లేట్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు అలవాల రాజా పెరియార్ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలగారడితో మోసం చేసిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకు వెళ్తామని చెప్పి మోసం చేసిందన్నారు. భారతి మృతి సందర్భంగా బహిరంగంగా చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తీసుకు వెళ్ళలేదని దానిని నిరసిస్తూ మందక్రిష్ణ మాదిగ శాంతి యుతంగా చేసిన కార్యక్రమాన్ని భూతద్దంలో చూపిస్తు మందక్రిష్ణ మాదిగపై కేసులు బనా యిస్తు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు. మందక్రిష్ణ మాదిగ అక్రమ అరెస్టులను నిరసిస్తు భద్రాచలంలో నిరసన తెలిపామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమోంట్‌లో ప్రవేశ పెట్టక పోతే మండల వ్యాప్తంగా ఉచద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధికార ప్రతినిధి కొవ్వాల రవి మాదిగ, మండలాద్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, ప్రచార కార్యదర్శి ఉంగటూరి వీరరాఘవులు మాదిగ, మండల మహిళ కమిటి సభ్యులు భవాని, సమలత, రమాదేవి, రమణ, రమా, చింతామణి, బేబి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోరుకి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే


బోరుకి భూమిపూజ చేస్తున్న పాయం

మణుగూరు, జనవరి 04, మనం న్యూస్ : మణుగూరు మండంలో ఎమ్మెల్యే నిర్మాణంలో ఉన్న క్యాంపు కార్యాయలంలో ఉన్న బోరుకు పినపాక నియోజక వర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యం బాబు, ఎఎంసీ డైరెక్టర్ వట్టం రాంబాబు, పట్టణ కార్యదర్శి పెద్ది నాగకృష్ణ, పల్లపు తిరుమలేష్, మాదాడి రాజేష్, అబ్దుల్లా, మీరాసాహెబ్, పూజారి సోమయ్య, డీఆర్‌బీ చారి, మారెమ్మ, బర్ల సురేష్, మిట్టపల్లి కిరణ్, రాంబాబు, మైబ్ , క్రిష్ణవేణి, గడ్డం రాంమూర్తి, తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాలలకు బెంచీల వితరణ

అశ్వారావుపేట టౌన్, మనంన్యూస్. అశ్వారావుపేట పాఠశాలల సముదాయంలోని పలు పాఠశాలలకు స్థానిక లక్ష్మీతులసి పేపర్‌బోర్డు ఆద్వర్యంలో బెంచీలను వితరణ చేశారు. గురువారం పట్టణంలోని రెహ్రూనగర్ ప్రాదమిక పాఠశాలకు 20,వాల్మికి పాఠశాలకు 20బెంచీలను ఎంఈవో క్రిష్ణయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈసంధర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్మంతో ప్రభ్వు పాఠశాలలుబలోపేతం అవుతాయని అన్నారు. ప్రదానోపాధ్యాయులు నవభారతి,ఉపాధ్యాయులు నవభారతి,సీఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం ..బహుజన డెమోక్రటిక్ లెఫ్ట్ ప్రంట్

భద్రాచలం, జనవరి 4,మనం న్యూస్: భద్రాచలంలోని వర్నా సత్యనారాయణ నగర్‌లో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ(ఎం) జిల్లా ప్రధమ మహాసభల్లో 2వ రోజు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ఈ నెల 25న బహుజన డెమోక్రటిక్ లెఫ్ట్ ప్రంట్ ఏర్పడుతుందన్నారు. ఈ ప్రంట్‌లో వామపక్ష, అభ్యుదయ బావజాలం కలిగిన పార్టీలు, సంఘాలు, సంస్థలు కలిసి వస్తున్నాయన్నారు.కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. దళితులకు, గిరిజనులకు ఇస్తానన్న 3 ఎకరాల భూమి అమలుకు నోచుకోకపోగా, హరితహారం పేరుతో గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కుంటున్నారన్నారు. రాళ్ళు,రప్పలు, అడవిని నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులను అడవి నుండి వెళ్ళగొట్టే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. పోలీసులు, ఫారెస్ట్ అధికారులు గిరిజన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి చిత్రహింసలకు గురిచేసే చర్యలను విరమించుకోకపోతే గిరిజనులు విల్లంబులతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారన్నారు.అటవి హక్కుల చట్ట ప్రకారం పోడు భూములకు పట్టాలివ్వాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా భూమి కోల్పోయిన రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. సింగరేణి ఉద్యోగులకు ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలు తక్షణమే అమలు చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఏర్పాటు తర్వాత భావస్వేచ్చ లేకుండా పోయిందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రశ్నిస్తే అణిచి వేస్తున్నారన్నారు. ఎన్నో అశలు, ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణ అభివృద్ది కాకపోగా నీళ్ళు, నిధులు, నియామకాల కోసం ఆశపడ్డ యువతకు నిరాశే మిగిలిందన్నారు. టిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్, బిజెపి పార్టీలు అన్ని ఒకే తానులో గుడ్డలన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులకు పంటకాలంలో 4వేలు రూపాయిలు ఇస్తామనడం విడ్డూరమన్నారు. ఎన్నో ఏళ్లుగా కలలు కన్న ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేబతుకులు మారుతాయని ఆశపడ్డ రాష్ట్ర ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారన్నారు. ఈ మహసభలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు, బి వెంకట్, రాష్ట్ర నాయకులు పి సోమయ్య, ఎం సాయిబాబు, బండారు రవికుమార్ బి హైమావతి, జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య , నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, మహసభ ఎజె రమేష్, మహసభలకు అద్యక్ష వర్గం సున్నం రాజయ్య, మర్లపాటి రేణుక, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఉద్యమాలు స్ఫూర్తిదాయకం బి వెంకట్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన అనేక పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా చుట్టు ముట్టి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా సిపిఐ(ఎం) ఉద్యమాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు బి వెంకట్ మహాసభలో అన్నారు.

### గిరిజన పట్ల ప్రభుత్వం చిన్నచూపు బండారు రవికుమార్

రాష్ట్రంలో గిరిజనుల సమస్యల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి. కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీని నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో కెసిఆర్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారన్నారు. వెంటనే ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ వేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభల్లో రాష్ట్ర కమిటి సభ్యులు పి సోమయ్య మాట్లాడుతూ ఒక్క కమ్యూనిస్ట్ వేయి మందితో సమానమని అన్నారు. సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు ఎం సాయిబాబు మాట్లాడుతూ అమెరికా విధానాలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తుందని విమర్శించారు.

## అనుమానితులను తనిఖీ చేసిన ఎస్సై రతీష్



సుజాతనగర్,జనవరి 04,మనం న్యూస్:సుజాతనగర్ ఎస్సై రతీష్ ఆధ్వర్యంలో మండలంలోని సీతంపేట గ్రామ పంచాయతీలోని సీతం పేట,సీతంపేట గ్రామాలలో తనీఖీలలో భాగంగా అనుమానితులను విచారించారు.ఈ సంధర్బంగా గ్రామంలోని ప్రజలతో ప్రెండ్లీ పోలీసిం గ్‌లో భాగంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా గ్రామంలో ఎటువంటి సంఘటన జరిగిన సమాచారం అందజేయాలని వెంటనే తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనుమానితులు ఏవరు కనపడిన సమాచారం అందిం చాలని, చట్ట వ్యతిరేకమైన కార్యక్ర మాలు జరిగితే వెంటనే 7901146351 నెంబర్‌కు సమాచారం అంజేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

## ఉత్సాహంగా సీపీయం జిల్లా మహాసభలు ప్రారంభం

భద్రాచలం, జనవరి4, మనం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపియం పార్టీ ప్రధమ మహాసభలు భద్రాచలంలో బుధవారం ఘణంగా ప్రారంభమైనాయి. స్థానిక అన్నపూర్ణా ఫంక్షన్ హాల్‌లో మహాసభలు ప్రారంభ సూచికంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు కుంజా బొజ్జి మహాసభల ఆరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండీ 500మంది పార్టీ ప్రతినిదులు హాజరైనారు. రెండు రోజుల జరిగే మహాసభల్లో గత మూడేళ్లుగా పార్టీ చేసిన ఉధ్యమాలు, పోరాటాలు, వైఫల్యాలు గురించి చర్చించి రానున్న మూడేళ్ల కాలంలో తీసుకోబోయే ఉధ్యమ కార్యాచరణను రూపొందిచనున్నారు. మహాసభల ప్రారంభంలో పుచ్చలపల్లి సుందరయ్యా, సావిత్రి బాయి పూలే , పర్సా సత్యనారాయణ చిత్రపటాలకు పార్టీ రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్‌రావు, బి వెంకట్‌లతో పాటు పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘననివాళ్లు అర్పించారు. మహాసభలకు అధ్యక్షవర్గంగా సున్నం రాజయ్యా, కొక్కెరపాటి పుల్లయ్య, మర్లపాటి రేణుకా, ఎస్‌ఏ నభీలు వ్యవహరించారు. మహాసభలో తీసుకొనే నిర్ణయాలు ప్రజల జీవితాలు మారేలా ఉండాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు సుదర్శన్‌రావు అన్నారు. కేంద్ర రాష్ట్రల్లో బిజేపి, టిఆర్‌యస్ పార్టీల పాలనపై తమ్మినేని వీరభద్రం తీవ్రంగా విరుచుకుపడ్డారు. జిల్లా ప్రధమ మహాసభల కార్యదర్శి నివేదికను కాసాని ఐలయ్య ప్రవేశపెట్టారు. ఈ మహాసభలు ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను తిప్పికొట్టేలా ఉండాలని వారు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సంధర్భంగా జూనియర్ కళాశాల మైధానంలో వీధి నాటికలు, దూంధాం కార్యక్రమాలను ప్రజానాట్య మండలి కళాకారులు షాట్ 2018 పేరుతో నిర్వహిస్తున్నారు. కళాకారుల పాటలు, ఆటలు శ్రోతలను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్రనాయకులు సోమయ్య,రాజారావు, సాయిబాబా, బండారి రవికుమార్, బత్తుల హైమావతి, మచ్చా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా భారి ర్యాలీ




భద్రాచలం, జనవరి4, మనం న్యూస్: సావిత్రీ భాయి పూలే జయంతి సంధర్భంగా బుధవారం తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు భారి ర్యాలి నిర్వహించారు. సుమారు 220మంది విద్యార్ధినులు శాంతి నగర్‌నుంచి అంబేద్కర్ సెంటర్ వరకూ పాఠశాల ప్రిన్సిపాల్ బాలాజీ ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వహించారు. మహిళా శక్తి మహాశక్తని, సావిత్రి మార్గం ఆదర్శమార్గం అని నినధిస్తూ తిరిగారు. భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి అని మహిళలు చదువుకుంటే సమాజం మార్పుచెందుతుందని తద్వారా భారతదేశం అబివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు సామాజికంగా, ఆర్ధికంగా,రాజకీయంగా చైతన్య వంతులు కావాలంటే చదువు ఒక్కటే మార్గమని ప్రిన్సిపల్ బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ రమాదేవి , ఉపాధ్యాయునులు జయలక్ష్మి, విజయ దుర్గ, విజయ, ఆశ్ర, సునందా తదితరులు పాల్గొన్నారు.

## చేతిపంపు నిర్మాణానికి శంకుస్థాపన



వైరా జనవరి 4, మనం న్యూస్ ః వైరాలో 18 వార్డు లో ఎమ్మెల్యే మదన్ లాల్ నిధులతో ఏర్పాటు చేసిన చేతిపంపు నిర్మాణం కి సర్పంచ్ వాలి గురువారం శంకుస్థాఫన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీరు ఇబ్బందులు ఉండకూడదని భారీగా చేతి పంపు బోర్లు మంజూరు చేశారు అన్నారు. ఈ కార్యక్రమం లో టీఆర్ యస్ జిల్లా నాయకులు వనమా విశ్వేశ్వరావు, కట్టా క్రిష్ణార్జునరావు, వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, తన్నీరు నాగేశ్వరరావు, డాక్టర్ కొటయ్య, తాతా నిర్మల, మాదినేని సునీత వెంకట్ గౌడ్, బాణోత్ క్రిష్ణ, వల్లపు రాము, అప్పారావు, తిరుపతి రావు, లింగారావు, తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు దగ్ధం చేయడం సరిరైన పద్ధతికాదు : కాంగ్రెస్

పినపాక జనవరి 04, మనం న్యూస్ : మండలంలోని జానంపేట, దుగినేపల్లి పంచాతీలలో నూతన సంవత్సరం 2018 సందర్భంగా కాంగ్రేస్ కార్యకర్తలు కట్టుకునటువంటి ఫ్లెక్సీలను మంగళవారం రాత్రి దగ్ధం చేయడం మంచిపద్ధతి కాదని పినపాక నియోజికవర్గ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రేగా కాంతారావు బుదవారం రోజు జానంపేట గ్రామంలో తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్రంలో జరిగే తెరాస పాలనపై ప్రజలకు సన్నగిల్లుతునటుంటి పరిస్థితులు ఏర్పడటంతో పాలక పక్షం బౌతికంగా దాడులు చేయించటం సరైన పద్ధకాదని ఆయన ఎద్దేవజేశారు. ప్రభుత్వం చేస్తున్న సర్వేల్లో రానున్న ఎన్నికల్లో టిఆర్‌యస్ పార్టీకి తెలంగాణలో కనీసం 30 సీట్లు కూడ రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు సర్వేల్లో కాంగ్రేస్ పార్టీకి బ్రహ్మరదం పట్టటంతో తెలంగాణ ముఖ్యమంత్రికి ఏమి చెయ్యాలో తెలియక రెచ్చగొట్టె కార్యక్రమాలు చేస్తున్నారు.






దానికి ఉదాహరణ జానంపేట, దుగినేపల్లి గ్రామాలల్లో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు కట్టిన ఫ్లెక్సీలను ఫ్లెక్సీల క్రింద తాటిమట్టలు, గడ్డి పెట్టి పూర్తిగా కాల్చడం దురదృష్టకరం, దానిని కాంగ్రేస్ పార్టీ కండిస్తాంది. రెచ్చగోట్టె కార్యక్రమాలు చేస్తే కాంగ్రేస్ కార్యకర్తలు, ప్రజలు సహించరని అన్నారు. ప్రభుత్వం ఇకనైన ఇలాంటి దృచర్యలను ఆపకపోతె తీరుగుబాటు చేయ్యాటానికి కాంగ్రేస్ పార్టీ సిద్దంగా ఉందని ఆయన హెచ్చరించారు. 2019 ఎన్నిలల్లో ప్రజలే టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పుతారని అన్నారు. సిసి పోటోక్‌ల్లో రికార్డును తక్షణమే తెప్పించి ఫ్లెక్సీలు తగలబెట్టంలో ఉన్నటువంటి వారిపై చట్టపమైన కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖవారిని డిమాండు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రవిశేఖర్‌వర్మ, సహకార సంఘం అధ్యక్షులు పొనుగోటి భద్రయ్య, కాంగ్రేస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, రాయల సత్యానారాయణ, ముక్కు నర్సారెడ్డి, కాయం శేఖర్, మాజీ యంపిపి పడిగా నాగయ్య, బొడ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎ.టీ.ఎ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉపాధ్యాయ సంఘం

పినపాక జనవరి 04, మనం న్యూస్ : ఆదివాసీ ఉపాధ్యామ సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకులు బుదవారం రోజు ఎం.పి.పి.ఎస్ జానంపేట పాఠశాల నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పినపాక మండల అధ్యక్షులు ముడిగ సమ్మయ్యదొర అధ్యక్షత వహించి ఎ.టి.ఎ భవిషత్ కార్యచరణను భద్రాద్రి జిల్లాలో నెలకొన్న విద్యా సమస్యల్నీ పూర్తిస్థాయి డిఇఒ లేకపోవడం ఉపాద్యాయుల పదోన్నతులు చేపట్టక పోవటం శోచనీయం అని అన్నారు. ఏజెన్సీలో విద్య మిధ్య అయిపోతున్న తరుణంలో పాలక పక్షం ఆదివాసీ చట్టాల్నీ విద్యను, ఉపాధిని నీరు గార్చే విదంగా పోవటం రాష్ట్రంలో నెలకొన్న అత్యవసర పరిస్థితిని 144 సెక్షన్ కొనసాగించటం రాజ్యాంగ విరుద్దం అని దీనిని వెంటనే ప్రతి చర్య జరపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోదెబోయిన పరిమేశ్వరరావు, పోలెబోయిన బాబూరావు, మద్దెల రాంగోపాల్, జిల్లా నాయకులు కోరగట్ల రాజేశ్వరరావు, సోలం అశోకరావు, పాయం రంగారావు, వై క్రిష్ణ, పి. సునీల్, ఇ సత్యనారాయణ, యం. బక్కయ్య, కె. నాగమణి, జి కన్నయ్య, కె. నరేష్, పి. కాంతారావు, యం. వెంకటేశ్వర్లు, పి. వెంకటేశ్వర్లు పి. రామనాధం తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ అవిష్కరిస్తున్న నాయకులు

## చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధానకార్యదర్శి : రేగా కాంతారావు



పినపాక జనవరి 04, మనం న్యూస్ : మండలంలో జానంపేట పంచాయితీ కొత్తగుంపు గ్రామంలో గల కాంగ్రేస్ నాయకులు గాండ్ల అశోక్‌జ్యోతి దంపతుల కుమార్తె శ్రీవర్శిని ఓణీల ఫక్షన్‌కు పినపాక నియోజికవర్గ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బుధవారం రోజు హాజరైయి చిన్నారని ఆశీర్వదించి, గాండ్ల అశోక్‌ను అభినందిచిచారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రవిశేఖర్‌వర్మ, సహకార సంఘం అధ్యక్షులు పొనుగోటి భద్రయ్య, కాంగ్రేస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, రాయల సత్యానారాయణ, ముక్కు నర్సారెడ్డి, కాయం శేఖర్, మాజీ యంపిపి పడిగా నాగయ్య, బొడ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దోమ తెరలు, కేసిఆర్ కిట్ పంపిణీ



పినపాక జనవరి 04, మనం న్యూస్ : పినపాక మండలంలోని తోగ్గుడెం గ్రామానికి చెందన కల్లెబోయిన అరుణ గురువారం పినపాక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కేసిఆర్ కిట్టును అందిచారు. ఉదయం పురిటి నొప్పుటతో పూనెం అరుణ ఆసుపత్రికి రాగా పరీక్షించిన వైద్య సిబ్బంది సాదారణ ప్రసవం చేశారు. అనంతరం మండంలోని పోట్లపల్లి పంచాయితీ పరిదిలోని గడ్డంపల్లి గ్రామంలో గురువారం రోజు పినపాక ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వారి ఆద్వర్యంలో 200 కుటుంబాలకు ఇంటికి తిరిగి దోమ తెరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైబైల్‌టీమ్ డాక్టర్ సుధీర్‌నాయక్ మాట్లాడుతూ టివిజినల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ఇంటి ఆవరణలో నీల్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మరికిగుంటలు లేకుండా, చెత్త చెదారాలు లేకుండా సూచుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదర్, హెయిఓ వెంకటస్వామి, హెఎలు వెంకట్, ప్రవీన్, ఎయన్‌మ్స్ సరస్వతి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు ఎంఆర్‌పిఎస్ వినతి

పినపాక జనవరి 04, మనం న్యూస్ : మండల కేంద్రంలో తాహశీల్దార్ యూనప్ షరీఫ్‌కు గురువారం రోజు ఎంఆర్‌ఎస్ నాయకులు అందిచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఇరువై నాలుగు యేండ్లుగా ఎం.ఆర్.ఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) మందా క్రిష్ణ మాదిగ ఆద్వర్యంలో శాంతి వితంగా పోరాటం చేస్తుంటే అక్రమంగా అరస్టులు చేస్తూ మండల స్థాయి నుండి జాతీయ స్థాయి అక్కడ స్టేషన్‌లో అరస్టు చేస్తున్నారు. మా ఉద్యామాలను అనచివేసే విదంగా తెరాస ప్రభుత్వం చేస్తుంది. ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ముఖ్య మంత్రి ఆద్వర్యంలో పార్లమెంట్‌లో ఎస్.సి వర్గీరకణ బిల్లును పెట్టాలని వినతి పత్రం ద్వార తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాళ్ళ నర్సింహారావుమాదిగ, జి. నర్సింహారావు, దర్శినాల నర్సింహారావు, టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు దుప్పట్ల పంపిణీ



తల్లాడ జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన అద్దంకి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్ధం కుమారుడు అద్దంకి ప్రవీణ్ వందమంది పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. పేదప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. మండల అధ్యక్షులు దూపాటి భద్రరాజు, గ్రామ అధ్యక్షుడు తుటారి వెంకటి, మల్లారం సర్పంచ్ మేడి సీతారాములు, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి వెంకటేశ్వర్లు, మేడి కృష్ణ, ఇస్రాయేలు, అద్దంకి గురువులు తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ జిల్లా మహాసభ ఆహ్వానసంఘం కమిటీ ఎన్నిక



ఆహ్వానసంఘం ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

తల్లాడ జనవరి 04 మనం న్యూస్: తల్లాడలో పి.వై.ఎల్. జిల్లా మహాసభ ఆహ్వానసంఘం ఏర్పాటు కార్యక్రమం గురువారం జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా వ్యవహరించిన పి.వై.ఎల్. రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.వై. పుల్లయ్య మాట్లాడుతూ కే.సి.ఆర్. ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం, మోడి ప్రభుత్వం సవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని ఉల్లంఘించారన్నారు. ఇకనైనా నిరుద్యోగులకు ఉద్యోగాల ఖాళీలు గురించి శ్వేత పత్రం విడుదల చేయాలనీ, ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ బృతికింద 3 వేల రూపాయిలు ఇవ్వాలని, పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ యాక్టును చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ నెల 21న తల్లాడ పి.వై.ఎల్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వరరావు (టి.పి.టి.ఎఫ్) జిల్లా అధ్యక్షులు, ప్రధానకార్యదర్శిగా ఎస్.కె. లాల్‌మియా, కోశాధికారిగా ఎలదండి బాబు, మరో 100 మందితో కమిటీని ఎన్నికచేశారు. వైరా కల్లూరు డివిజన్‌లోని అన్ని వర్గాల ప్రజలు సహకరించి జయప్రదంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా కల్లూరు డివిజన్ కార్యదర్శి కె.అర్జున్‌రావు, పి.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి సి.హెచ్. శిరోమణి, ఏ.ఐ.కె.యం.యస్ డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు, ఎస్.కె లాల్‌మియా, భరత్, జి. దేవా, డి.శ్రీనివాసరావు, మందా సురేష్, ఎన్.ఆజాద్, కె.శ్రీనివాస్, ఎస్.కె. అబ్దుల్‌రహీమ్, ఎంజగన్, టి.రాకేష్, పి.వాసు, కె.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ రెవిన్యూ ఉద్యోగి ఎస్.కె. ఉద్దండు మృతి

తల్లాడ జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ రెవిన్యూ ఉద్యోగి ఎస్.కె.ఉద్దండు (65) అనారోగ్యంతో బాధప డుతూ బుధవారం రాత్రి మరణించారు. మృతునికి ఇద్దరు కుమా రులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇతని భౌతికాయానికి అన్నారు గూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటి చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, మాజీ ఎంపి.టి.సి గోవిందు శ్రీనివాసరావు, రిటైర్ ఉద్యోగుల సంఘం తల్లాడ నాయకులు బాజోజు శేషభూషణం, పగడాల మోహనరావు, విశ్వభారతి విద్యాలయం కరస్పాండెంట్ లగడపాటి నెహ్రూ, గ్రామ పెద్దలు కోవెల క్రిష్ణయ్య, ఎస్.కె.లాల్‌బేగ్, కోవెల రంగయ్య, యల్లంకి వెంకటయ్య, ఎస్.కె హుస్సేన్, బొమ్మగాని రామనాధం, కొండా సాంబ, ఎస్.కె. అయిబ్‌ఖాన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపినారు.

# వలస వచ్చిన లంబాడీలను ఎస్‌టి జాబితాల్లో చేర్చొద్దు

**● తహ శీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన**

కామేపల్లి జనవరి04,మనం న్యూస్ : వలస వచ్చిన లంబాడీలు ఎస్‌టి జాబితాల్లో చెలామణి అవుతున్నారని, వారిని ఎస్‌టి జాబితా నుండి తొలగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తాటి రాములు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కామేపల్లిలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు కామేపల్లి తాహశీల్దార్ టి.వేణుగోపాల్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ 1960, 1965, 1971 రాజ్యాంగం నివేదికల ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో 3లక్షల మంది ఆదివాసీలు ఉండేవారని 10ఏళ్ల తరువాత జనాభా లెక్కల ప్రకారం వారు 20లక్షల వరకు చేరారన్నారు.స్థానికంగా ఉన్న లంబాడీలనే ఎస్‌టి జాబితాల్లో చేర్చుకోవచ్చు తప్ప,ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన లంబాడీలను ఇక్కడ ఎస్‌టీలు కొనసాగడం కుదరదు అన్నారు. లంబాడీలు మహారాష్ట్రంలో బిసిలు, రాజస్థాన్‌లో ఓసిలు, కర్ణాటకలో ఎస్సీలుగా గుర్తింపు పొందుతున్నారని, ఈ ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన వీరంతా ఇక్కడ ఏజెన్సీగా గుర్తింపు పొందుతూ ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రాయితీలు, ఉద్యోగాలు అక్రమంగా పొందుతూ ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎంపిగా ఉన్న రమేష్ రాథోడ్ భార్య తెలంగాణలో పోటి చేసి జెడ్పీ చైర్మన్‌గా గెలుపొందిందని, అయితే ఈ విషయం పై కొందరు కోర్టుకు వెళ్లగా న్యాయస్థానం ఎస్‌టి తెగకు చెందిన వారు కాదని తీర్పు ఇవ్వడంతో ఆమెను జెడ్పీటిసిగా తొలగించారని ఆయన గుర్తు చేశారు. వలస వచ్చిన లం బాడీలు ఇక్కడ తిష్టవేసి ఎస్‌టిలుగా మారి స్థానికంగా ఉన్న ఆదివాసీలకు తీవ్రంగా అన్యాయం చే స్తున్నారని ఆరోపించారు. కొమరంభీం, అల్లూరి సీతరామరాజు, సోయం గంగులు వంటి మహ నీయులు,ఆదివాసీ తెగకు చెందిన నాయకులు ఆది వాసీల కోసం ఎంత పోరాడారని, అంతేకాకుండా తాత ముత్తాతల నుండి సమ్మక్కసారమ్మల గద్దెలకు పూజారులుగా ఆదివాసీలే కొనసాగుతున్నారని తెలిపారు. అలాంటి వారిని కాదని లంబాడీలను మేడారం సమ్మక్కసారమ్మ జాతార ట్రస్టుకు సభ్యులుగా కొనసాగించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పరిశీలించి ఎస్‌టీల నుండి లంబాడీ తెగల్లకు చెందిన వారిని ఎస్‌టి జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గోగ్గల బుచ్చిరాములు, కార్యదర్శి చింత నరసింహరావు, కురసం రవిబాబు,గలిగ నాగరాజు, ఆరెం వీరయ్య, ఆరెం నాగయ్య,కుంజ పగడయ్య, కుంజ గోపాల్,గలిగ నాగేశ్వరావు, ఈసం మధు, ఈసం ప్రసాద్, చింత నాగరాజు తదితరులు పాల్గోన్నారు.



ధర్నా చేస్తున్న తుడుందెబ్బ నాయకులు

# లంబాడీలను ఎస్‌టి జాబితాలోనే కొనసాగించాలి

**● లంబాడీల పై జరుగుతున్న దాడులను ప్రభుత్వం ఆపాలి**

**● లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్ర చౌహాన్**



4 కెఎంపిఎల్ 3 : మాట్లాడుతున్న రవిచంద్ర చౌహాన్

కామేపల్లి జనవరి04,మనం న్యూస్ : లంబాడీలను ఎస్‌టి జాబితాలోనే కొనసాగించి ఆదుకోవాలని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో లంబాడీల పై కొనసాగుతున్న ఆదివాసీల దాడులను ఆపే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్ర చౌహాన్ అన్నారు. గురువారం కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్దం కావాలని వారు పిలుపునిచ్చారు. లంబాడీ ఉద్యోగుల పై జరుగుతున్న దాడులను ఉద్ధేశపూర్వ కంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ దాడుల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. లంబాడీలను ఎస్టీలు కాదనడంలో వాస్తవం లేదని, రాజ్యాంగ బద్దంగా ఉభయ సభల్లో అమోదం పొంది లంబాడీలను ఎస్టీలుగా గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో మోజార్టీ జనాభ లంబాడీలు ఉండగా రిజర్వేషన్ల స్థానంలో కోయతెగల్ల ప్రజలు ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నారని గుర్తు చేశారు. ఏజెన్సీలో ఖనిజాలు,పోడు భూములను గిరిజనేతరులు దొచుకుంటున్నప్పటికి కనీసం ఉద్యమాలు చేయని నాయకులు నేడు లంబాడీల పై పెత్తాందారులుగా గిరిజనులు కారంటు విమర్శించడం సరైంది కాదన్నారు.జనాభా ప్రతిపాదికన రాష్ట్రంలో 30లక్షల మంది బంజరాలు ఉన్నమని, ఆదివాసీలు కేవలం 5లక్షలు మాత్రమే ఉన్నారని జనాభా దామాషా ప్రకారం తమకు రావాల్సిన వాటాను మాత్రమే తీసుకుంటున్నామని అన్నారు. కొంతమంది దుష్ట శక్తులు ఆదివాసీలను ప్రేరేపించి తమ పై ఉసిగొల్పతున్నాయని అన్నారు.లంబాడీల పై జరుగుతున్న అసత్య విషప్రచారాన్ని నమ్మవద్దని, గిరిజనులు ఐక్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగారా భేరీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనునాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రాంబాబునాయక్, బాలాజీనాయక్, బానోత్ కిషన్‌నాయక్, వీరన్న, నందునాయక్ పాల్గోన్నారు.

## 17న స్కీం వర్కర్ల సమ్మెను జయప్రదంచేయండి: ఎఐటియుసి

ఖమ్మం, 4 జనవరి : కనీస వేతనం 18వేలు ఇవ్వాలని పెన్షన్ రు.3వేలు ఇవ్వాలని, కార్మికులుగా గుర్తించి చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని కోరుతూ ఈనెల 17న జరిగే స్కీం వర్కర్లదేశ వ్యాపిత సమ్మెను జయ ప్రదం చేయాలని ఎ.ఐ.టి.యు.సి. ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.జి.క్లెమెంట్, శింగు నర్సింహారావు అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు చెరుకూరి సీతామహాలక్ష్మి పిలుపు నిచ్చారు. గురువారం ఖమ్మం గిరిప్రసాద్‌భవన్‌లో హస్నా అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాపితంగా అంగన్ వాడి, మధ్యాహ్నభోజన వర్కర్లు, ఆశా తదితర రంగాలలో కోటి మంది స్కీం వర్కర్లుగా పనిచేస్తున్నారని కేంద్రప్రభుత్వం గౌరవవేతనం పేరుతో అతికొద్ది వేతనం ఇస్తూ వారి శ్రమను నిలువుదోపిడి చేస్తున్నారని అన్నారు. 45వ లేబర్ కాన్ఫరెన్స్ వీరికి సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని కనీసవేతనం రు.18 వేలు ఇవ్వాలని, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ సామాజిక భద్రత చర్యలు చేపట్టాలని సిపారసు చేసారని చెప్పారు. అయినా పాలకులు పెడచెవిని పెట్టారన్నారు. స్కీం వర్కర్ల అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారన్నారు. నవంబర్ 9,10,11 తేదీలలో ఢిల్లీ పార్లమెంట్ వీధిలో లక్షలాది కార్మికులు మహాపడావ్ నిర్వహించినా ప్రభుత్వం స్పందించ లేదన్నారు. అందుకే జనవరి 17న దేశవ్యాపితంగా సమ్మె చేయాలని ఎ.ఐ.టి.యు.సి.తోపాటు సి.ఐ.టి.యు., ఐఎన్‌టి.యు.సి, హెచ్.ఎం.ఎస్, ఐ.ఎఫ్.టి.యు. తదితర సంఘాలు పిలుపు నిచ్చామన్నారు. ఈ సమ్మెతో కేంద్ర ప్రభుత్వం స్పందించక పోతే రానున్న కాలంలో పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించండి



కరకగూడెం జనవరి 04 మనం న్యూస్ : కరకగూడెం మండల పరిదిలో కరకగూడెం, సీతారాంపురం నందు ఉచిత గాలికుంటు వ్యాది నివారణ డా॥ రాద క్రిష్ణ టీకాలు వేశారు. ఈ సందర్బంగా లైవ్‌స్టాక్ అసిస్టెంట్ రామ్మోహన్ వారు మాట్లాడుతు పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం వలన జబ్బులను అరికట్టవచ్చని వారు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవలని వారు రైతులను కోరారు. చలికాలంలో వచ్చే పశువులకు వచ్చే వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండి పశుసంపద కాపాడుకోవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మన్, కొమరం రాంబాబు రామ్మూర్తి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి నారు మళ్ళను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



వరినాళ్ళను పరిశీలిస్తున్నా జెడిఏ ఝూన్సీరాణి

వైరా రూరల్ జనవరి 04, మనం న్యూస్ :మండల పరిధిలోని వల్లాపురం, కేజి సిరిపురం గ్రామాల్లో వరి నారుమళ్ళను జిల్లా వ్యవసాయాధికారి ఝూన్సీరాణి, కేవికే కోఆర్డినేటర్ జె హేమంత్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అయా పంటల గురించి వివరాలు తెలియజేశారు. నూతన పద్దతి గురించి తెలియజేశారు. కేజి సిరిపురం గ్రామాంలో రైతు పండించిన క్వినోవా పంట గురించి రైతలుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహయ అధికారి శోభన్‌బాబు, వ్యవయసాయాధికారి పవన్‌కుమార్, ఉద్వాన శాఖాధికారులు రైతులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు ఉపాధ్యాయులే కీలకం



ఆటవస్తువులు అందజేస్తున్న కాపా మురళీకృష్ణ

వైరా జనవరి 04 మనం రూరల్ న్యూస్ : సమసమాజ స్థాపనకు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రీక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాటిపూడి ప్రాధిమిక పాఠశాలో విద్యార్ధులకు ఆటవస్తువులు పంపీణి చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వుండ్రు శ్యాంబాబు,జాయింట్ సెక్రటరీ పెనుగోండ ఉపెందర్‌రావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఏడునూతల బుచ్చిరామారావు, యేపూరి రాజారావు, కొల్లి బేబి, చింతనిప్పు వెంకటయ్య, నాళ్ళ నాగేశ్వరరావు, తాటిపూడి ఉప సర్పంచ్ కాటంరాజు, విద్యాశాఖాధికారి కె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మందక్రిష్ణను విడుదల చేయాలి



దీక్ష చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

కరకగూడెం జనవరి 04 మనం న్యూస్ : మండల పరిదిలోని ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్ష్యులు అక్రమ అరెస్టులను నిరసిస్తు ఎమ్మార్పీయస్ మండల అధ్యక్ష్యుని ఆద్వర్యంలో నైనారపు సురేష్ నిరసన దీక్షను తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించరు. వారు మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం కుట్ర పూరితంగా మందక్రిష్ణ మాదిగను అరెస్టు చేశారని వారిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున దర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా కాంగ్రెస మండల అద్యక్షులు రావుల సోమయ్య, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులుచందా హరిక్రిష్ణ నిరసన దీక్షలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతు బేసరతుగా మందక్రిష్ణను విడుదల చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో దర్నాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల పిచ్చయ్య, నైనారపు మల్లయ్య, శంకర్ , ప్రసాద్ , గొగ్గలి నర్సయ్య, మలకం వెంకటేశ్వర్లు, క్రిష్ణ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గండగలపాడు గ్రామంలో సావిత్రిబాయీ పూలే జయంతి

వైరా రూరల్ జనవరి 04, మనం న్యూస్ : టీ మాస్ ఫోరం గ్రామ కమిటి ఆధ్వర్యంలో సోమవరం గ్రామ పంచాయితీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో సావిత్రి బాయీ పూలే 187వ జయంతి వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా ఫ్రాక్షన్ కమిటి సభ్యురాలు మచ్చా మణి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత సావిత్రిబాయీ పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 1831లో జన్మించిన సావిత్రిబాయీ పూలేకు చిన్నవయస్సులోనే ప్రముఖ సంఘ సంస్కర్త అయిన జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది.జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యన బ్యాసించి తరువాత కాలంలో అమె విద్యా నేర్పే గురువుగా మారి సమాజంలో బాలికావిద్యా అవశ్యకతను ప్రచారం చేసి దేశంలోనే మొట్టమోదటి మహీళ ఉపాధ్యాయరాలుగా, అభ్యుద యవాదిగా, మహీళల కోసం అమె చేసిన కృషి మరువలేనిదని అమె ఆశాయాలను కోనసాగించాలని అన్నారు. ఈకార్య క్రమంలో రాచబంటి విజయ, చిత్తారి నాగమ్మ, పింగళి పెద్ద వీరవ్మ,తుడుం మరియవ్మ, బోడ్డు సామ్రాజ్యం,కిన్నెర విజయ, కరుణాకర్, చేబ్రోలు హరి, చిత్తారి మురళి, ఇనపనూరి కృష్ణ, బొల్లెపోగు రవితేజ, పూర్ణకంటి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలవేస్తున్నా మచ్చా మణి



నివాళి అర్పిస్తున్నా ఐద్వా నాయకులు

### ఐద్వా ఆద్వర్యంలో సావిత్రి బాయీ పూలే జయంతి

వైరా రూరల్ : మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో ఐద్వా రూరల్ కమిటి ఆధ్వర్యంలో సావిత్రి బాయీ పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆ సంఘం రూరల్ కార్యదర్శి షేక్ సెహనాబీ మాటా ్లడుతూ సంఘ సంస్కర్త, సావిత్రిబాయీపూలే జీవితమే ఒక సామాజీక ఉద్యమ నేతని అన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోదుగు కుమారి , షేక్ సైదాబీ,మోదుగు కుమారి షేక్ జమాల్‌బీ, షేక్ జానీబీ, మజీద్‌బీ, ఇమ్రాన్, పఠాన్ సోంద్‌బీ, నూర్జహన్ బేగం, జమాల్‌బీ, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ బిల్లులను చెల్లించాలి: బొంతు రాంబాబు

• 4 వైరా 3 రైటప్ : మాట్లాడుతున్నా బొంతు రాంబాబు

వైరా జనవరి 04, మనం న్యూస్ :: ఉపాధి హమీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని టీ మాస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరా హనుమాన్ బజార్,సోమవరం గ్రామాలలో జరిగిన టీమాస్ సభలో ప్రజలు బృందానాకి వెల్లడించారు. మార్చి నెల నుండి, ఉపాధి సనులు చేసిన కూలీలకు బిల్లులు చెల్లించకపోవటంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల చవితి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. పేదలను అభివృద్ధి చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ సాధించటం ఆసంభం ,అసాద్యమని అన్నారు. నిజంగా బంగారు తెలంగాణ సాధించే ఉద్దేశ్యమే ఉంటే విద్యా వైద్యం పేదలకు అందుబాటలోకి తీసుకోచ్చినాడే సాధ్యమౌతుందన్నారు.ఇప్పటికైనా ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించి పేద కూలీలను అదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ మాస్ మండల కన్వీనర్ బోడపట్ల రవీందర్, వైరా ఎంపీపీ బొంతు సమత, టీ మాస్ నాయకులు తోట నాగేశ్వరరావు, బోడేపూడి వీరభద్రం, గుడిమెట్ల మోహన్‌రావు, షేక్ జమాల్, ఐద్వా కార్యదర్శి గుడిమెట్ల రజిత, తోట కృష్ణవేణి, మాదినేని రజిని నర్వనేని ఆదిలక్ష్మి, బత్తుల ప్రమీలా, దేవళ్ళ కృష్ణ, ఒర్సు సీతారాములు, బందెల ఫొలు , హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్నా బొంతు రాంబాబు

# సాగు నీటి సరఫరా కొనసాగించాలి : ఎంపిపి



వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా జనవరి 04, మనం న్యూస్ : వారాబంది వాయిదా వేసి సాగు నీటి సరఫరా కొనసాగించాలని వైరా ఎంపిపి బొంతు సమత అన్నారు. గురువారం వైరా ఐబి కార్యాలయంలో డిఈ శ్రీనివాసరావు, జేఈ రాణి లకు వైరా రైతు సంఘం ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టులో ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నా నేపద్యంలో ముందుగా ప్రకటించిన జనవరి 5వ తేది నుంచి కాకుండా వారాబంది తేది పోడింగించి సాగునీటి సరఫరా యదావిధిగా వారం రోజులు కొనసాగించాలని అన్నారు.రైతులు దమ్ములు చేసి ఉన్నారని నీరు లేకపోతే రైతులు ఇబ్బందులు గురవుతారని అన్నారు. ప్రస్తుతం నీటి నిల్వ 12 అడుగులు ఉండటంతో సాగర్ జలాలు విడదల చేసి రిజర్వాయర్‌ను పూర్తి స్థాయి సామర్ధంలో నింపాలని డిమాండ్ చేశారు.అనంతరం డిఈ శ్రీనివాసరావు, జెఈ రాణిలు మాట్లాడుతూ రైతులు జాగ్రత్తగా నీటిని వినియోగించి సాధ్యమైనంత వరకు త్వరగా నాట్లు పూర్తి చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బొంతు రాంబాబు, సిపిఐ(ఎం) అర్బన్‌రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, రైతు సంఘం పట్టణ అధ్యక్షకార్యదర్శులు గొల్లపూడి ప్రకాశరావు, పైడిపల్లి సాంబశివరావు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కర్నాటి హనుమంతరావు, వెదుళ్ళ పుల్లయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాటరాయుళ్ళ అరెస్ట్

తల్లాడ జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని మల్సూరుతండా గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను తల్లాడ పోలీసులు గురువారం అరెస్ట్ చేయటం జరిగిఃది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అజ్ఞాతవ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు మల్సూరుతండా గ్రామానికి చేరుకుని పేకాటస్థావరంపై దాడి చేసారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయటం జరిగిఃది. మరో ఏడుగురు పరారీలో ఉన్నారు. వీరి వద్దనుఃి 1800 రూ।। నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు తల్లాడ ఎస్సై మేడాప్రసాద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు సిబ్బంది

## ఎమ్మెల్యే నియంతృత్వంతో టీఆర్ఎస్‌కు ముఖ్య నేతల రాజీనామాలు

కారేపల్లి జనవరి 4, మనం న్యూస్ ః కారేపల్లి మండలంలో టీఆర్ఎస్ కు కొందరు ముఖ్యనేతలు గురువారం రాజీనామాలు సమర్పించారు. టీఆర్ఎస్ కు చెందిన ముఖ్యనేతలు కొందరు ఆ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. టీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షులు బుడాన్‌బేగ్ కు రాజీనామాను సమర్పించారు. వివిధ పార్టీలకు చెందిన నేతలతో వలసలతో ఎంత వేగంగా పెద్దపార్టీగా అవతరించిందో అంత వేగంగా పతనం వైపు పరుగులుపెడుతుంది. ప్రభుత్వ పని తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. టీఆర్ఎస్ నేతలుగా ప్రజలకుఈ పని చేశామనే చెప్పుకులోని స్థితిలో టీఆర్ఎస్ నేతలు ఉండటంతో కొంత కాలంగా గుబ్బనంగా ఉన్న టీఆర్ఎస్ ముఖ్య నేతలు ఆ పార్టీకి రాజీనామా బాట పట్టారు. రాజీనామా చేసిన వారిలో మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, మాజీ మండల అధ్యక్షులు అడ్డగోడ ఐలయ్య, మాధారం, పేరుపల్లి సర్పంచ్‌లు దారావత్ మంగీలాల్, దారావత్ ఈరీ, సీతారాంపురం ఎంపీటీసీ బానోతు సక్రునాయక్, రైతు సమన్వయ మండల కమిటీ సభ్యుడు దమ్మాలపాటి ప్రసాద్, నాయకులు దారావత్ చిన్నానాయక్ ఉన్నారు.

### ఎమ్మెల్యే నియంతృత్వంతోనే మా రాజీనామాలు

పార్టీ ఆదేశానుసారము తాము పని చేస్తున్నా వైరా ఎమ్మెల్యే మమ్ములను విస్మరించటమే కాకుండా విభేధిస్తూ, అవమానపరుస్తున్నారని రాజీనామా లేఖలోపేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలకు కబురు లేదు, ప్రభుత్వ కార్యక్రమాలను మా గ్రామాల్లో జరుగుతున్నా సమాచారం ఇవ్వకుండా చేసుకుంటున్నారని వారు తెలిపారు. పార్టీ సంస్థాగత, రైతు సమన్వయ సమితి ఎంపికలో పార్టీ వ్యతిరేకులకు ఎమ్మెల్యే పదవులుకట్టబెట్టారని లేఖలో ఆరోపించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర నియోజవర్గ నాయకులు తమను ఇంతకాలం అదరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. తాము ఎమ్మెల్యే నియంతృత్వ నిర్ణయాలకు జీర్ణించుకోలేకనే టీఆర్ఎస్ క్రీయాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. భవిష్యత్ ప్రణాళికను త్వరలో ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

## పోలీస్ సిబ్బందికి అవగాహన


కొత్తగూడెం,జనవరి 04,మనం న్యూస్:జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ల అధునీకరణలో భాగంగా సిబ్బంది అందరికి అన్ని రకాల విషయాలపై అవగాహన ఉండాలని జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నుండి అధికారులకు,సిబ్బందికి హైద్రాబాద్ నందు గల్ మోడల్ పోలీస్ పోలీస్ స్టేషన్లలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది మొదటి విడుతలో భాగంగా ఇల్లందు,కొత్తగూడెం సబ్ డివిజన్లలోని అధికారులు,సిబ్బందిని గురువారం మోడల్ పోలీస్ స్టేషన్ అయిన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో శిక్షణ తరగతులు ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్ యొక్క ప్రాముఖ్యత ,డిజీపి ఇటీవల విడుదల చేసిన టిఎస్‌సిఒపి యాప్ గురించి అందులోని సాంకేతికపరమైన న్యాయ విచారణకు సంబందించిన విషయాలను,ఫింగర్ ప్రింట్స్,క్లూస్‌టీం విభాగాల పనితీరు గురించి వివరించారు. ఈ శిక్షణ తరగతులకు ఇల్లందు సిఐ సారంగపాని,ఎస్సైలు నరేష్ కుమార్, వెంకటేశ్వరరావు, ఎఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, ఐటికోర్ టీం సభ్యులు పి సంతోష్, బి విజయ, మహిళా కానిస్టేబుల్‌లు రాణి, శిరోమణి, మల్లికాంబలు పాల్గోన్నారు.

## కమీషనరేట్ హోంగార్డు సంక్షేమ సంఘం క్యాలెండర ఆవిష్కరించిన సీపీ

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: నగర పోలీస్ కమీషనరేట్ హోంగార్డు సంక్షేమ సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం సీపీ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ తప్సీర్ ఇక్బాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... హోంగార్డు సంక్షేమ సంఘం చేసిన విజ్ఞప్తులను పరిగణంలోకి తీసుకొని వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హోంగార్డులు ఆఫీసర్లు మరితం సమర్ధవంతంగా పనిచేసేందుకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సురేష్‌కుమార్, ఎఆర్ఎసీపీలు వెంకటేశ్వర్లు, విజయబాబు, హోంగార్డు ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, సైదులు, రషీద్, రవి, రమేష్, సుధాకర్, రఫీ, గౌస్, ఖాదర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దయానంద్‌కు స్వీట్ తినిపిస్తున్న అభిమాని ఫక్రు

**● నిజమైన అభిమాని వేంసూరు పక్రుద్దీన్**



యువ కార్యకర్త యండీ ఫక్రు

వేంసూరు ,జనవరి 04 మనం న్యూస్: స్థానిక వృద్దుల శరణాలయంలో యువక కార్యకర్త ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో దిశ కమిటీ సభ్యులు డాక్టర్ దయానంద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పదిమందికి సాయం చేయ్యాలనే ధృడ సంకల్పంతో వృద్దులు, బాల బాలికల నడుమ ఎవరూ ఊహించనంత విధంగా దిశ కమిటి సభ్యులు దయానంద్ జన్మదిన వేడుకలను ఘనంగా అభిమాని ఫక్రుద్దీన్ జరుపుకున్నారు. మండల ప్రజలలో ఉన్నంతలో సహయ, సహకారాలు అందిస్తూ, తోడు ఉండే యువకార్యకర్తగా మన్ననల పొందుతున్న వేంసూరు ఫక్రుద్దీన్ సత్తుపల్లి డాక్టర్ మట్టా దయానంద్ మీద అమితమైన ప్రాణంమిచ్చేలా అభిమాని. డిసెంబర్ నెలలోనే సత్తుపల్లి లో , వేంసూరులో బ్యానర్లు కట్టి, పుట్టిన రోజు వేడుకలు జరపాలని, అంటిపెట్టుకున్న ఆయన కొంత నగదును హెచ్చించి, యువ కార్యకర్త పిలుపుకు అధిక సంఖ్యలో సుమారు 300 ల మంది పాల్గొన్నారు. వృద్దుల శరణాలయ వాతావరణం అత్యంత వైభవంగా పండుగలా దయానంద్‌కు నిజమైన అభిమాని వేంసూరు ఫక్రుద్దీనే అని చెప్పుకునే విధంగా వృద్దులు, పిల్లలు సమక్షంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, స్వీట్లు, మిఠాయిలు, పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్ది జగన్మోహన్‌రావు, మండపాటి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ తక్కెళపాటి గోపాలకృష్ణ, ఎంపీపీ మోటుపోతుల జగన్నాధం, ఖాదర్, యాకూబ్, జయరాజు, పాషా, గౌస్‌యుద్దీన్, గుంజల నాగేశ్వరరావు, విష్ణు, వృద్దులు, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పోడుపై పట్టు వదలం

### పోరాటాల ద్వారా సమస్యలపరిష్కారం

### కారేపల్లిలో టీమాస్ అధ్యయన యాత్ర

కారేపల్లి జనవరి 4, మనం న్యూస్ ః పోడు ద్వారా పొట్ట పోసుకుంటున్నామని దానిని వదిలేది లేదని పాటిమీదిగుంపు గిరిజనులు అన్నారు. గురువారం మండల పరిధిలోని పాటిమీదిగుంపు, విశ్వనాధపల్లి, బంజర, ˈక్కలతండా గ్రామాల్లో టీమాస్ అధ్యయన యాత్ర జరిగింది. ఈ యాత్రలో నాయకులకు వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. చీమలపాడు ప్రాంతంలోని అధికశాతం పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రతి ఏడాది అటవీశాఖ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్న పోడుకు హక్కు పత్రాలు ఇవ్వలేదని గిరిజనులు టీమాస్ బృందం ఎదుట వాపోయారు. గ్రామాల్లోఅంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని, పంచాయతీలకు నిధులు లేక మట్టి పోసే దిక్కుకూడా లేదన్నారు. ఈసందర్భంగా టీమాస్ నాయకులు కె.నాగేశ్వరరావు, కె.నరేంద్రలు మాట్లాడుతూ పోరాటాల ద్వారా సమస్యలుపరిష్కారం అవుతాయన్నారు. చీమలపాడు ప్రాంతంలో కొంత మంది గిరిజనులకు హక్కు పత్రాలు వచ్చాయంటే గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాటఫలితమేనన్నారు. అన్ని వర్గాలు టీమాస్ గొడుగు క్రింద ఉద్యమిస్తే మరిన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు వజ్జా రామారావు, దారావత్ బుజ్జి, టీమాస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, వడ్డె అజయ్‌బాబు, దారావత్ సైదులు, భూక్యా మంగపతి, దండేపల్లి వెంకటేశ్వర్లు, ఇమ్మడి నర్సయ్య, పెంటుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధ హక్కులు లేకనే శ్రమ దోపిడి : ఐఎఫ్‌టీయు

కారేపల్లి జనవరి 4, మనం న్యూస్ ః కాంట్రాక్ట్ కార్మికులు చట్టబద్దమైన హక్కులు లేక శ్రమ దోపిడికి గురవుతున్నారని ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎ.వెంకన్న,జి.రామయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కారేపల్లిలో ఆదెర్ల అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక చట్టాలను సవరింపులతో బహుళజాతి కంపెనీలకు కార్మికులను కట్టుబానిసలుగా చేయాలని చూస్తుందన్నారు. తెలంగాణలో 2 లక్షల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు,కార్మికులుపని చేస్తున్నారని వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికలకు అనుకులంగా సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలే చేయాలన్నారు. అసంఘటిత రంగంలోని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం వారి సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఈనెల 28న చెన్నైలో జరుగు ఐఎఫ్‌టీయు జాతీయ సదస్సును జయప్రదంచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయు నాయకులు బి.వీరు, దారావత్ కస్నా, ఎస్‌కె.పాష, హుస్సేన్, రవి, నరేష్, మంగీలాల్, ఎన్డీ నాయకులు కోయల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి బాగుకు సర్పంచ్ వినతి

కారేపల్లి జనవరి 4, మనం న్యూస్ ః కారేపల్లి ప్రధాన రహదారి అయిన సినిమాహాల్ సెంటర్ నుండి భల్లునగర్‌తండా రహదారి బాగు చర్యలుతీసుకోవాలని కారేపల్లి సర్పంచ్ మండెపూడి రాణి, అధ్వర్యంలో గ్రామస్తులు గురువారం తహశీల్దార్ తేళ్ళ శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ రహదారికి గతంలో బీటీ రోడ్డు మంజూరైన కొందరు కోర్టుకు వెళ్ళటంతో నిర్మాణం నిలిచిందని, అధికారులు చొరవ చూపి రహదారి నిర్మాణంకు చర్యలుతీసుకోవాలని వినతిలో కోరారు. ఈ రహదారి వెంట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, విద్యాసంస్ధలు బీసీ కాలనీ ఉండటంతో ఈ మార్గం వెంట ప్రయాణానికి అవస్థలు పడుతున్నారని, వర్షకాలం వస్తే నడవలేని స్థితి ఉందని వారు తెలిపారు. తక్షణమే రోడ్డు నిర్మాణంకు చర్యలు తీసుకోవాని కోరారు. ఈకార్యక్రమంలో పెద్దమ్మ బాబు, పిల్లి వెంకటేశ్వర్లు, చీమలదారి ఉపేందర్, ఓరుగంటి రంగనాథ్, తొగర రమేష్, భూక్యా రాంబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మనోభావాలనుదెబ్బతీస్తున్న కేసీఆర్

కారేపల్లి జనవరి 4, మనం న్యూస్ ః ఎస్సీ వర్గీకరణను తేల్చకుండా వర్గీకరణకు ఉద్యమిస్తున్న మంద కృష్ణ మాదిగను అడ్డుకొని మాదిగల మనోభావాలను సీఎం కేసీఆర్ దెబ్బతీస్తున్నారని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు డి.సుధాకర్ ఒక ప్రకటనలో విమర్శించారు. మందా కృష్ణమాదిగ 5 రోజుల ఉపావాస దీక్షనుఅడ్డుకోని అక్రమంగా అరెస్టు చేయటం ఆవివేకమన్నారు. కేసీఆర్ మాదిగలకు ఇచ్చిన మాటను తప్పుతున్నారని, ఎస్సీవర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని డిల్లీ తీసుకెళ్లుతామని చెప్పి నేటికి దానిపై తాత్సరం చేస్తున్నారన్నారు. సీఎం వైఖరి మార్చుకోక పోతే తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరించారు.

## ఆరోగ్య ఉపకేంద్రాలకు నిధుల మంజూరు

కారేపల్లి జనవరి 4, మనం న్యూస్ ః కారేపల్లి మండలం లోని ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మండలవైద్యాధికారి డాక్టర్ వై.హన్మంతరావు తెలిపారు. మండలంలోని 13 సబ్ సెంటర్లకు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రూ. 1.82కోట్లు మంజూరైనట్లు తెలిపారు. భవనాలకు నిధులు మంజూరైన సబ్ సెంటర్లలో బస్వాపురం, సీతారాంపురం, మాణిక్యారం, మాధారం, కమలాపురం, గేటుకారేపల్లి, ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్‌తండా, సూర్యతండా, కారేపల్లి2, కోమట్లగూడెం, చీమలపాడు, విశ్వనాధపల్లి ఉన్నాయి. వీటికి గతంలో భవనాలు లేని ఉండగా మరికొన్నింటి భవనాలు శిధిలావస్థలో ఉన్నాయి. ఈ భవనాల నిర్మాణలను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షించనుందని ఆయన పేర్కొన్నారు.

## వివాదా స్పద భూములపై సత్వర పరిష్కారం చూపాలి : జేసీ

కారేపల్లి జనవరి 4, మనం న్యూస్ ః భూ ప్రక్షళనలో గుర్తించిన వివాదస్పధ భూములకుసంబంధించి సత్వరమే పరిష్కరించాలని ఖమ్మం జేసీ వినయ్‌కృష్ణ అన్నారు. గురువారం సింగరేణి తహశీల్దార్ కార్యాలయాని ఆయన సంధర్శించారు. వీర్వో, ఆర్ఐలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సాదా బైనామా, భూప్రక్షాళలకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ సింగరేణి మండలంలో 8450 సర్వే నెంబర్లలోని భూమికి సంబంధించి రికార్డుల పరిశీలన పూర్తి అయి రిపోర్టులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో భూమి వివరాలు, రికార్డులోన్ని భూమి వివరాలకు సరిపోల్చి సరిఅయినే వాటిని నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్ధార్ తేళ్ల శ్రీనివాసరావు, ఆర్ఐ ఎర్రయ్య తదితరులు ఉన్నారు.

## మరుగుదొడ్లు పూర్తి చేయడానికి సహకరించండి

**● ఎంపీడిఒ శ్రీలలిత**

అశ్వారావుపేటటౌన్, జనవరి4, మనంన్యూస్ ః గ్రామాల్లో ప్రజలు మరుగుదొడ్లు నిర్మించుకునెందుకు గ్రామ స్థాయి అధికారులు సహకరించాలని కోరారు. గురువారం మండలంలోని తిరుమలకుంటలో గ్రామ సభ సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మట్లాడారమీసంధర్భంగా ఎంపిడీఒ మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ మిషన్‌ద్వారా అందరికి మరుగుదొడ్లు మంజూరయ్యాయని అన్నారు. గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడి, ఎఎన్ఎం, ఉపాధ్యాయులు, వివిద రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సహకరించాలని కోరారు.రూ.6500 తేలికపాటి ఇటుకలు, రేకు, పైప్‌లు సప్లై చేయిస్తామని తెలిపారు. దీంతో లబ్దిదారులకు అదనపు భారం తగ్గుతుందని అఈన్నారు. మరుగుదొడ్లు పూర్తీ చేసిన లబ్దిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. సంపూర్ణంగా పూర్తీ చేసిన వాటిని పరిశీలించారు. సగంపూర్తి అయిన వాటిని త్వరగా పూర్తీ చేయాలని లబ్దిదారులను కోరారు. ఈకార్యక్రమంలో ఇవోఆర్డి దేవరాజ్, కార్యదర్శి గోపి, వార్డు సభ్యులు నారం నాగలక్ష్మీ, రెడ్డిగూడెం, తోగ్గూడెం, బండారుగుంపు, సుద్దగోతులగూడెం, తిరుమలకుంట, కాలని గ్రామాలకు చెందిన ఎఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలను వాగ్దానాలతో మోసం చేస్తున్న కేసీఆర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్రమైనార్టీ చైర్మన్ ఫక్రుద్దీన్


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు అయితం సత్యం


హాజరైన ముస్లీం నాయకులు, కార్యకర్తలు

ఖమ్మం,జనవరి 04 మనం న్యూస్: ముస్లీం మైనార్టీలను మాటలతో మోసం చేస్తున్నారని ముఖ్యమంత్రి కేసిఆర్ పై తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ ఫక్రుద్దీన్ విరుచుకుపడ్డారు. గురువారం నగరంలో జరిగిన మైనార్టీ జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ... కేసిఆర్ చెప్పేవన్ని మాయమాటలని, 12శాతం మైనార్టీ రిజర్వేషన్‌లు ఇస్తానని వాగ్దానం చేసి, ఇప్పుడు మాట మార్చి కేంద్ర ప్రభుత్వం అంగీకరించడంలేదని, తప్పుకో చూస్తున్నారని, అలాగే బ్యాంకు కాన్సెంట్ లేటర్‌తో నిమిత్తంలేకుండా ముస్లీం మైనార్టీల కు బ్యాంకు రుణాలు ఇస్తామని చెప్పారని, కాని రాష్ట్రం మొత్తం మీద ఏ ఒక్కరికి రుణం ఇచ్చిన పాపాన పోలేదని ఆయన పేర్కొన్నారు. అంకెల గారడీతో, ప్రజలను మద్య పెట్టే వాగ్దానాలతో కేసిఆర్ ప్రభుత్వం కాలం గడుపుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ముస్లీంలకిచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు పర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చే శారు. జిల్లా మైనార్టీ కాంగ్రెస్ పని విధానాన్ని సమీక్షించిన ఆయన రాష్ట్రంలో మొదటి, రెండవ శ్రేణిలో ఖమ్మం జిల్లా ఉన్నదని కితాబునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అయితం సత్యం మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ది కోసం అనునిత్యం సైనికుల్లా పనిచేసి, రాబోయే 2019 ఎన్నికల్లో 10 అసెంబ్లీ స్థానాలను గెల్చుకొని జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ చైర్మన్ తాజుద్దీన్, రాష్ట్ర కన్వీనర్ ఫజల్, నగర చైర్మన్ ఇసాక్, నాయకులు చోటాబాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 95శాతం భూ సర్వే పూర్తి

### జనవరి చివరికల్లా రైతులకు పాస్‌పుస్తకాలు
### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి


సమావేశంలో మాట్లాడుతన్న జెసి వినయ్‌కృష్ణారెడ్డి

కామేపల్లి జనవరి04,మనం న్యూస్: జిల్లాలో ఇప్పటి వరకు 95శాతం భూ రికార్డుల సవరణ పూర్తి చేసిన్నట్లు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన కామేపల్లి తాహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మీకంగా సందర్శించారు.రికార్డులు,రిజిస్ట్రర్లను పరిశీలించి సిబ్బంది పనితీరు తాహశీల్ధార్ టి.వేణుగోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వీఆర్‌వోలు,ఆర్‌ఐలకు సంయుక్త సమావేశం నిర్వహించారు.సమావేశంలో రెవిన్యూ రికార్డుల ప్రక్షళన పై కామేపల్లి మండలంలో జరుగుతున్న ప్రక్షళన పై చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో భూ రికార్డుల సవరణ చేయడం జరుగుతుందని,జనవరి చివరి నాటికి నూరుశాతం పూర్తి చేస్తామని,జనవరి చివరి వారంలో పాస్‌పుస్తకాలు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన పాస్ పుస్తకాలు,బ్యాంకు పుష్తకాల మాదిరిగా ఉంటాయని వాటిలో రైతుల భూములకు సంబంధించి పూర్తి వివరాలు నమోదు అయి ఉంటాయని తెలిపారు. జిల్లా రిజిస్ట్రర్ కార్యాలయంలో మండల తాహశీల్ధార్ కార్యాలయంలో పింటర్‌లు ఉంటాయని వాటిలో రైతుల ఖాతా నెంబర్ కొట్టగానే పూర్తి ఎకరాలు వస్తాయని తెలిపారు. రైతులు బ్యాంకుల్లో రుణం తీసుకున్న వెంటనే ఆన్‌లైన్ అవుతుందని మరల బ్యాంకులో రుణం తీసుకొవడం జరగదని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో 75శాతం భూ రికార్డుల సర్వే జరిగిందని పూర్తి చేశామని తెలిపారు. ఏజెన్సీలో ఎల్‌టిఆర్ కేసులు ఉన్నప్పటికి చాలా వరకు సమస్యలు అప్పటికప్పుడే పూర్తి చేశామని తెలిపారు. ఎస్‌అండ్ భూములకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఆ సమస్యలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రైతులందరికి పాస్‌పుస్తకాలు ఫోన్‌ల ద్వారా వస్తాయని తెలిపారు. పాస్ పుస్తకాలు పంపిణి పూర్తి అయిన తరువాత కూడా రైతులకు ఎమైనా అభ్యంతారాలు ఉంటే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికార్డులు మళ్లీ వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిశీలిచి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్ధార్ టి.వేణుగోపాల్,డిప్యూటి తాహశీల్ధార్ కె.నరసింహరావు,ఆర్‌ఐలు వెంకన్న,యాకూబ్‌పాషా,వీఆర్‌వోలు సిహెచ్.నాగేశ్వరావు, పి.మీన్నయ్య, డి.బాలరాజు,సూర్యం,నరేష్,సుమన్,లక్ష్మణ్,విజయ్‌కుమార్,జానకిరాములు ,వీఆర్‌ఎలు కన్నమాల శ్రీనివాస్,బాలాజీ, మోసం రవి తదితరులు పాల్గోన్నారు.

### అట్లూరి శ్రీనివాసరెడ్డికి నివాళులు అర్పించిన
# పలువురు నాయకులు, అధికారులు


నివాళి అర్పిస్తున్న దిశ కమిటి సభ్యులు దయానంద్, అట్లూరి శ్రీనివాసరెడ్డికి నివాళులు అర్పించిన పలువురు నాయకులు, అధికారులు


నివాళి అర్పించిన ఎమ్మెల్యే సండ్ర


నివాళి అర్పించిన తహసీల్దార్ ప్రకాశ్

వేంసూరు,జనవరి 04 మనం న్యూస్: మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో అట్లూరి శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి పలువురు నాయకులు, అధికారులు ఘనంగా నివాళ్ళు అర్పించారు....... వివరాల ప్రకారం ఇటీవల ఆకస్మీకంగా మరణించిన వైస్ ఎంపీపీ అట్లూరి సత్యనారాయణరెడ్డి చిన్న సోదరుడు శ్రీనివాసరెడ్డి దశ దిన కర్మకు మండల తహశీల్దార్ ఎన్‌టి ప్రకాశరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, తెరాస దిశ కమిటీ సభ్యులు డాక్టర్ మట్టా దయానంద్ నాయకులు హాజరై అట్లూరి కుటుంబాన్ని ఓదార్చి, ప్రగాఢ సానూభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫక్రుద్దీన్, మలిరెడ్డి, మురళిరెడ్డి, రావి సత్యనారాయణ, సంజీవరెడ్డి, గాదె శ్రీనివాసరావు, సురేష్, టిడిపి నాయకులు ఉప్పాలపాటి కృష్ణయ్య, మిర్యాల ప్రసాద్, రావూరిశ్రీను, విస్సంపల్లి మోహన్‌రావు, రాజగోపాల్,సురేష్ రెడ్డి, జడ్పీటీసీ బాషా, యడీసీ సత్యనారాయణ, చిన్నరావు, గడపరిత శ్రీనివాసరావు, దొడ్డా చెన్న కేశవరెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బీబీసీ కెనాల్‌పై ఎంఎల్‌ఏ పర్యటన

### సాగునీటి సరఫరాపై ఆరా


ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఎంఎల్‌ఏ మదన్‌లాల్


కాల్వ వద్ద వివరాలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఏ

వైరా జనవరి 4, మనం న్యూస్ ః మండలంలోని సోమవారం గ్రామ సమీపంలో ఉన్న నల్లచెరువు ను సాగర్ జలాలుతో నింపడానికి వైరా ఎమ్మెల్యే మదన్ లాల్ కొణిజర్ల నుంచి బీబీసీ కాల్వపై ప్రయాణించారు. కాల్వపై నడుస్తూ తూములు పరిశీలించారు. నల్లచెరువు ఆయకట్టు రైతులకు సాగునీరు అందుతూ సంతోషంగా ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం అన్నారు. పంటలు పండిచేందుకు సాగు నీరు అందించి తీరుతామన్నారు. సాగర్ కాల్వపై నడుస్తూ రైతు సమస్యలు తెలుసుకోవడంతో అందరూ అభినందించారు. పనిచేసే ఎమ్మెల్యే ను ఇన్ని సంవత్సరాల్లో ఎవరినీ చూడలేదని, ఇప్పుడు ఎమ్మెల్యే మదన్ లాల్ నీ చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో యన్‌యస్పి డిఈ శ్రీనివాస్ రావు, జేఈ వెంకటేశ్వరరావు,వర్క్ ఇన్స్పెక్టర్ అర్జున్, టీఆర్‌యస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు( బుజ్జి), వనమా విశ్వేశ్వరావు, కట్టా క్రిష్ణార్జునరావు, షేక్ సోందు, గోళ్ళపుడి హరినాథ్ బాబు, కేతినేని అచ్చయ్య, దొంతేబొయన వెంకటేశ్వరరావు, ఇరుపార్ళపు భాస్కర్ బాబు, దొడ్డపనేని రామ రావు, తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ నరసింహారావు, బొడపొతుల బాబు, కొత్త వెంకటేశ్వరరావు, వెంకట్ గౌడ్, వల్లపు రాము, ముదిగొండ పుల్లయ్య తదితరులు ఉన్నారు.